మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 37 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada





# నేడు బీజేపీ 'సంకల్ప పత్ర్'

- మేనిఫెస్టో విడుదల చేయనున్న మోడీ
- కాంగ్రెస్ హామీలకు ధీటుగా రూపకల్పన

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్ధం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు

# కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుంది

## ఇండియా కూటమికి మంచి ఫలితాలు వస్తాయి
## కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 'ఇండియా' కూటమి అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. 'నేను అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడలేను. కానీ తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఫ్రంట్ 20 సీట్లను గెలుస్తాయి. అక్కడ బీజేపీ ఒక్కసీటు కూడా గెలవకపోవచ్చు. ఇక కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందాయి. 2019 కంటే కాంగ్రెస్‌కు ఈసారి ఎక్కువ సీట్లే వస్తాయి' అని చిదంబరం చెప్పుకొచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయావకాశాల గురించి సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ గత లోక్‌సభ ఎన్నికలకంటే ఎక్కువ సీట్లే ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ మెరుగైన పనితీరును కనబరుస్తుందని అన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలో 'ఇండియా' కూటమికి మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే.



# తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉండవు

- ప్రణాళికా బద్ధంగా మంచి నీటి సరఫరా
- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా

హైదరాబాద్ (ప్రజా మంటలు): తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూరు సమీపంలోని కాగ్నా నది నుండి త్రాగు నీరు అందించే పంప్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో అధికారులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. కాగ్న నది ఇంటెక్ వెల్ నుండి కొడంగల్, యాలాల మండలంలోని గ్రామాలకు మంచి నీరు 2.5 ఎంఎల్డి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. నీటి స్వచ్ఛతను తెలుసుకోవడానికి వీలుగా ప్రతి గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు, 14708 సింగల్ ఫేస్, 5 హెచ్పి పంపుసెట్లు, 605 మంచినీటి బావులు, 662 కిలోమీటర్ల ఇంట్రా పైప్ లైన్ మరమ్మతులు స్పెషల్ డ్రైవ్ కింద చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు 3.54 కోట్ల నిధులను మంజూరు చేయగా ఈ నిధులతో 1044 పంపు సెట్లు 495 చేతిపంపులకు మరమ్మత్తులు చేయించామని పేర్కొన్నారు.

# ఇజ్రాయిల్ హై అలర్ట్

- ఇరాన్ బెదిరింపు నేపథ్యంలో అప్రమత్తమైన నెతన్యాహు సర్కారు
- ఏక్షణాన్నైనా దాడలు జరగొచ్చు
- అందుకు ఎంతో సమయం లేదు:బైడెన్



గాజా (ప్రజా మంటలు): ఇజ్రాయిల్‌పై ఏ క్షణమైనా ఇరాన్ అటాక్ చేస్తుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ ఒకటో తేదీన డమస్కస్‌లో జరిగిన ఓ దాడి కేసులో ఆగ్రహంతో ఉన్న ఇరాన్.. దానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్‌పై అటాక్ చేయాలన్న దీక్షతో ఉన్నది. శుక్రవారం ఎటువంటి దాడి జరగపోయినా. ఇజ్రాయిల్ రక్షణ దళాలు మాత్రం హై అలర్ట్‌లో ఉన్నాయి. కొన్ని చోట్ల యాంటీ మిస్సైల్ మొబైల్ లాంచర్లను అప్రమత్తం చేశారు. ఇరాన్ దాడుల్ని తిప్పికొట్టేందుకు ఇజ్రాయిల్ దళాలు కంటి మీద కునుకు లేకుండా జాగ్రత్తగా ఉన్నాయి. లెబనాన్‌లో ఉన్న హిజ్‌బుల్లా కేంద్రాన్ని శుక్రవారం టార్గెట్ చేసిన ఇజ్రాయిల్ ప్రకటించింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. లుఫ్తాన్సా విమాన సంస్థ తమ విమానాలను నిలిపివేసింది. ఇరాన్ వైమానిక

మిగతా 2లో..

# అయితే మోడీ.. తప్పితే ఈడీ

- పదేళ్లలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టారు
- పెట్రో, డీజిల్ ధరలు పెంచారు
- పార్టీలో చేరకుంటే కేసులతో బెదరింపులు
- ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన బిజెపి
- తొలిసారి ఘాటు విమర్శలకు దిగిన కెసిఆర్



రంగారెడ్డి (ప్రజా మంటలు): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజ కీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధి కారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవు తావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిడే ఈడీ..

మిగతా 2లో..

# తీహార్ జైలులో కేజ్రీవాల్‌కు వేధింపులు


- హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం
- ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపణ
- కేజ్రీవాల్ పిటిషన్‌ను ఏప్రిల్ 15న సుప్రీంలో విచారణ



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): తీహార్ జైల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌ను వేధిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా కేజ్రీవాల్‌కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. శనివారం ఉదయం ఢిల్లీలో సంజయ్ సింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు. జైలు మాన్యువల్ ప్రకారం.. ములాఖత్‌కు వచ్చిన వారిని జైల్లో ఉన్న వ్యక్తి ముఖాముఖి కలుసుకునేందుకు తీహార్ జైలు పరిపాలనా యంత్రాంగం అనుమతి ఇచ్చిందని, కానీ కేజ్రీవాల్ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని సంజయ్ సింగ్ ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తన భర్తను ముఖాముఖి కలవాలని దరఖాస్తు పెట్టకుంటే జైలు అధికారులు అనుమతించ లేదని, కిటికీ గుండా

మిగతా 2లో..

## ప్రజా నాడి






జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్‌లపై

# పోలీసుల ఆకస్మిక తనిఖీలు

## 31 లక్ష నగదు 10 లక్షల చెక్ లు పత్రాలు స్వాధీనం

జగిత్యాల గిత్యాల ఏప్రిల్ 13 (ప్రజా మంటలు) : జగిత్యాల జిల్లాలో సరియైన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పలు ఫైనాన్స్ సంస్థల యాజమానుల ఇళ్ళలో, కార్యాలయా లలో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖిలలో రూ.30,82 లక్షల నగదు, రూ. 4,45లక్షల విలువగల 619 ప్రాంసరి నోట్స్, రూ.21,800 బాండ్ పేపర్స్, రూ.1,53,62,435ల విలువగల 32 చెక్ లను, మరియు 2,50,లక్షల విలువగల మార్టిగేజ్ డీడ్ లను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలని, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని జగిత్యాల, జగిత్యాల రూరల్, కోరుట్ల, మెట్ పల్లి, ఇబ్రహింపట్నం, ధర్మపురి, మల్యాల, రాయికల్, గొల్లపల్లి పట్టణాల్లో అక్రమ ఫైనాన్సు, వడ్డీ వ్యాపారం చేస్తున్నవారి ఇళ్లపై జిల్లా పోలీసులు ఏక కాలంలో తనిఖీలు నిరవహించారు. జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లవంగం రాజేందర్, రమేష్ రెడ్డి ఆటో కన్సల్టెంట్, కాసారపు రాజా గౌడ్ , కందుల వెంకవ్వ, బేతి అరవింద్ కుమార్, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద సారయ్య, ఇల్లాపలో తనిఖీలు నిర్వహించారు. రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధి అల్లిపూర్ లో బొమ్మకంటి రాజు, ఎద్మల్ల శ్రీనివాస్ రెడ్డి, కూరగాయల రవి, ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోవేముల సత్యనారాయణ, చుక్క శంకర్, అక్కినపల్లి సంపత్, తోట రవి రాజా, బండపెల్లి సతీష్, పెంట మహిపాల్, సాక సత్యనారాయణ, శ్రీపతి రాజన్న,

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# అయితే మోడీ.. తప్పితే ఈడీ



ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు.గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయి. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయపాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి. వీటి కోసం వంద యాభై ఉత్తరాలు రాశాను. స్వయంగా అడిగాను. కానీ ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు. నా మెడ మీద కత్తి పెట్టి రాష్ట్రానికి నిధులు బంద్ చేస్తా.. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు గుంజుకుంటా.. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్నాడు మోడీ. నా ప్రాణం పోయినా మీటర్లు పెట్టను అని చెప్పాను. నేను మీటర్లు పెట్టలేదు. ఆనాడు ఏడాదికి రూ. 5 వేల కోట్లు కోసిండు మోడీ. అలా రూ. 30 వేల కోట్ల నష్టం వచ్చింది. రైతాంగాన్ని కాపాడుకోవాలని, వారి బాధలు తెలుసు కాబట్టి, కరెంట్ అవసరం కాబట్టి వాళ్ల మీద భారం పడొద్దని మీటర్లు పెట్టలేదు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే మాకు ఓటేసింద్రు మీటర్లు పెట్టండి అంటరు. మీటర్లు రావొద్దు అంటే ఓటు వేయొద్దు.. బీజేపీని నేలకేసి గుద్దాలి. అప్పుడే మనకు సరైన తెలివి ఉన్నట్టు.. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు. దయచేసి ఆలోచించండి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్నాం. మీ బ్యాంకుల్లో డబ్బులు వేశాం. దళారీల బాధ లేకుండా మద్దతు ధర ఇచ్చాం. ధాన్యం ఎక్కువ పండింది కొనాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని చెప్పినందుకు బీజేపీకి ఓట్లు వేయాల్నా..? మన ఏడు మండలాలు తీసుకుని ఆంధ్రాకు అప్పగించింది. ఏడాదికి 300 మెగావాట్ల కరెంట్ అందించే సీలేరు ప్రాజెక్టులను ఆంధ్రాకు అప్పగించింది. ఐటీఐఆర్‌ను రద్దు చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాకర్టీ పెట్టలేదు. ఏ వర్గానికి న్యాయం జరగలేదు. మత్తులో, మతంలో పడి.. పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు. ఉద్యోగాలు రావు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం దాన్ని నింపడం లేదు. గుడ్డి కన్ను మూసిన ఒక్కటే తెరిచిన ఒక్కటే. బీజేపీ ఓటు వేసిన ఒక్కటే వేయకున్న ఒక్కటే అని కేసీఆర్ పేర్కొన్నారు.కళ్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చింది.. ఇప్పుడు తులం బంగారం యాడపోయిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గురుకులాల పెడితే ఆర్ఎస్ ప్రవీణ్ వాటిని అద్భుతంగా నడిపిస్తే ఐఐటీలు, ఐఐఎంలలో, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో వేలాది దళిత, గిరిజన, బలహీనవర్గాల బిడ్డలు ఓవర్సీస్ సాల్కర్‌షిప్ తీసుకొని విదేశాల్లో విద్యాభ్యాస్యం కొనసాగిస్తున్నారు. కుల, మతాల ప్రసక్తి లేకుండా కల్యాణలక్ష్మి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ ఏం హామీ ఇచ్చింది. కేసీఆర్ రూ.లక్షనే ఇస్తున్నడు. మా ప్రభుత్వం వస్తే తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పారు. యాడికి పోయింది తులం బంగారం. మొన్న సిరిసిల్లలోనే అడిగినా. తులం బంగారం కొందామంటే మార్కెట్‌లో దొరుకతలేదా? ఈ ప్రభుత్వానికి.ఇది ప్రజలను మోసం చేయడం కాదా? కులవృత్తులపై ఆధారపడ్డ బిడ్డలకు గొల్లకుర్మలకు గొర్రెలు, గంగపుత్రులకు వందకోట్లు రూపాయలు వెచ్చించి చేపపిల్లలు పెంచాం. చేనేత కార్మికులకు పని కల్పించాం. సబ్సిడీలు ఇచ్చాం. గౌడ కులస్తులకు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పని చేసి చెట్ల మీద ఉండే రకాన్ని వందకు వందశాతం రద్దు చేశాం. ఈ విధంగా బలహీన వర్గాలకు బ్రహ్మాండంగా సహాయం చేశాం. బీసీబంధు పెట్టి బలహీన వర్గాలను ఆదుకున్నాం. వీటన్నింటిని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తదా ? శఠగోపం పెట్టిందా? వాళ్ల పాలసీ ఏందీ? దయచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. నేను ఇవాళ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నా. మీరందరూ గమనించాలి' అన్నారు.'ఒక మాట నాకు అర్థమవుతలేదు. 11 సంవత్సరాల కిందట చాలా దారుణమైన పరిస్థితి ఉండేది. ఒకటిన్నర సంవత్సరంలో కరెంటును బ్రహ్మాండంగా తయారు చేసి, రైతాంగానికి, ఇండ్లళ్లకు, పరిశ్రమలకు, ఐటీరంగానికి అందరికీ 24గంటల కరెంటు సరఫరా తొమ్మిది సంవత్సరాల పాటు ఇచ్చాం. కేసీఆర్ పక్కకు పోంగనే కరెంటు ఎందుకు మాయమైంది ? దీనికి కారణం ఏందీ? ఇది ప్రభుత్వ అసమర్థత కాదా? వీళ్లే మనకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నేను కోరుతున్నా. వీళ్లు కొత్తగా చేసే అవసరం ఏం లేదు. గత ప్రభుత్వం ఎట్ల నడిపిందో అట్ల నడిపిస్తే సరిపోయే పరిస్థితి. దాన్ని కూడా సరిగా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇవాళ ఉంది. అది కూడా మీరు ఆలోచన చేయాలి' అన్నారు.'మిషన్ భగీరథ అద్భుత పథకం. ఐక్యరాజ్య సమితి కూడా మనన్ననలు అందించిన పథకం. 10-11 రాష్ట్రాలు మేం కూడా చేసుకుంటామని ఇక్కడికి వచ్చిచూసి అభినందించిన పథకం. ఇవాళ మంచినీళ్లకు ఎందుకు కొరత వస్తుంది? ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్ ? బోర్లు వేసే పరిస్థితి ఎందుకు వస్తుంది ? ఇది ఎవరి తెలివితక్కువ తనం దయచేసి ఆలోచన చేయాలి. కొత్తవి రాకపోయినా ఉన్నవి ఊడగొడుతున్నరు. అవన్నీ మీరు చూస్తున్నరు. కరెంటుకు ఏం రోగం వచ్చింది? మంచినీళ్లు ఎందుకు ఇవ్వలేకపోతున్నరు ? ఇది ఏం లోపం ? మరి ఎట్ల సరికావాలా? ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఓ నిర్ణయం తీసుకోవాలి. తెలంగాణ ప్రజల చేతుల్లో మంచి పద్ధతి, అభివృద్ధికిపోయిన రైతుల చేతులలో ఉన్న ప్రభుత్వం పక్కకు జరిగినంత మాత్రాన ఇన్ని బాధలు ప్రజలకు ఎందుకు రావాలి ? ఇవాళ ప్రజలకు ఏం కావాలి. ప్రజల చేతుల్లో ఓ అంకుశం కావాలి. ఒక హంటర్ కావాలి. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం మెడలు వంచి ఇవన్నీ చేయించేటటువంటి ఒక అంకుశం కావాలి' కేసీఆర్ అన్నారు.దళితబంధు ఏమైందని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి.

దళితబంధు ఏమైందని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. చేవెళ్లలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు ఆయన హాజరయ్యారు. ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'అంబేద్కర్, పూలే చూపించిన మార్గంలో 70 ఏండ్లలో లేనటువంటి 1100 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి కాలేజీలు మార్చుకున్నాం. కులం మతంల ఏకుండా గగిరిజనులు, ముస్లింలు, బలహీన, దళిత వర్గాల కోసం ఏర్పాటు చేసుకున్నాం. బీసీ, దళిత, గిరిజన బిడ్డలు విదేశాల్లో చదువుకునేందుకు 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఇచ్చుకున్నాం. ఇవన్నీ ఇప్పుడు మాయం అయ్యాయి. ఒక్క బిడ్డకు కూడా ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ఇవ్వడం లేదు. దళితవాడలు ధనిక వాడలు కావాలని.. దేశంలో ఎక్కడాలేని విప్లవాత్మక మార్పు తేవాలని సంవత్సరానికి లక్ష, రెండులక్షల కుటుంబాలు బాగు చేసుకుంటూ పోవాలని రూ.10లక్షలు ఇచ్చుకుంటూ దళితబంధు కార్యక్రమాన్ని తీసుకున్నాం' అన్నారు.ఇవాళ కాంగ్రెస్ పార్టీ వారు చెప్పారు. కేసీఆర్ రూ.10లక్షల ఇస్తున్నడు. మా ప్రభుత్వం వస్తే రూ.12లక్షలు ఇస్తమని ఆనాడు మాయమాటలు చెప్పారు. 1.30లక్షల దళిత కుటుంబాలకు దళితబంధు పథకం వర్తింపజేశాం. ప్రొసిడింగ్స్ ఇచ్చి.. డబ్బులు కలెక్టర్లకు పంపాం. రూ.12లక్షల ఇస్తామని నమ్మబలికి ఈ కాంగ్రెస్ ఇవాళ చేసింది ? ఒక్కరి కూడా ఇవ్వడం లేదు. రూ.12లక్షలు కాదు.. రూ.10లక్షలు ఇవ్వలేదు. అకౌంట్లన్నీ ఫ్రీజ్ చేసి ప్రభుత్వం డబ్బులు వాపస్ తీసుకున్నది. దయచేసి దళిత సమాజంలో ఉండే మేధావులు, దళిత యువత తీవ్రంగా ఆలోచన చేయాలి.మౌనంగా ఉంటే మన సమస్యలు పరిష్కారం కావు. నేను ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నా. 1.30లక్షల దళితబిడ్డలను నేనే స్వయంగా దళితబిడ్డలను తోడుకొని వచ్చి సెక్రటేరియట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్షపట్టి మీ మెడలు వంచి అవన్నీ వారికి ఇప్పిస్తామని మనవి చేస్తున్నా. ఇవాళ దళితబిడ్డలకు మనవి చేస్తున్నా. మరో ఎలక్షన్ వచ్చింది. ఐదునెలలు గడిచింది కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి. మీ గ్రామాలు, మండలాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను మీరు నిలదీయండి. ప్రజాస్వామ్యంలో మనకు హక్కు ఉన్నది. మా ప్రొసీడింగ్స్‌ను ఎందుకు రద్దు చేశారు? అవి ఎక్కడ పోయినయ్ అని అడగండి. మౌనం పాటిస్తే కాదు. సందర్భం వచ్చినప్పుడు స్పందించాలి. అడగాలి. నోరు తెరవాలి. పోరాటం చేయాలి. అప్పుడే సాధ్యమవుతుంది. దాని కోసం మీ ఎంపీ కాబోయే జ్ఞానేశ్వర్.. మొత్తం బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది' అన్నారు.

## జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్‌లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

బుగ్గారం పోలీస్ స్టేషన్ బంక వెంకటేశం, గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కుక్కల శివరాజం, కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అరిసెల రాజేశం, మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాగల్ల ఎలేశ్వర్, వేముగంటి భుమేశ్వర్, ద్యావనపల్లి రాజారాం, ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో బండి పురుషోత్తం, అరెల్లి రాజా గౌడ్ లాయిళ్లలో,కార్యాలయాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిలువ చేసిన పత్రాలను,నాగదునును స్వాధీనం చేసుకొన్నారు. ప్రజలు తమకు ఉన్న అత్యవసర పరిస్థితి , తాత్కాలిక ఇబ్బందులకోసం అధిక మొత్తంలో అవసరంకి మించి అధిక వడ్డిలకు అప్పులు చేసి తరువాత ఆ అప్పులు,అధిక వడ్డీలు చెల్లించ లేక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు పోలీస్ వారికి తెలియపరిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీ ల్లో డిఎస్పీ లు రఘు చంధర్, రవీంద్ర కుమార్ , జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, మల్యాల ఇన్స్పెక్టర్ లు వేణు గోపాల్, ఆరిఫ్ అలీ ఖాన్, సురేష్, నవీన్, రాం నరసింహ రెడ్డి, రవి, మరియు ఎస్.ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తీహార్ జైలులో కేజ్రీవాల్‌కు వేధింపులు

మాట్లాడుకోవాలని సూచించారని ఆయన తెలిపారు. కరుడుగట్టిన నేరగాళ్లకు కూడా వాళ్లను కలిసేందుకు వచ్చిన వారితో ముఖాముఖి మాట్లాడేందుకు అనుమతిస్తారని, కేజీవ్రాల్ విషయంలో ఎందుకు అనుమతించరని సంజయ్‌సింగ్ ప్రశ్నించారు. కేజీవ్రాల్‌ను మానసికంగా కుంగదీయాలనేది కేంద్ర ప్రభుత్వం కుట్ర అని ఆయన ఆరోపించారు. అర్వింద్ కేజీవ్రాల్ నుంచి హక్కులను లాగేసుకోవద్దని తాను ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాని అభ్యర్థిస్తున్నానని సంజయ్ సింగ్ అన్నారు.

**కేజ్రీవాల్ పిటిషన్‌ను ఏప్రిల్ 15న సుప్రీంలో విచారణ**

మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ దిల్లీ హైకోర్టు వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంలో వేసిన పిటిషన్‌ను భారత సుప్రీంకోర్టు ఏప్రిల్ 15న విచారించనుంది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ జరపనుంది.ఎక్సైజ్ పాలసీ కేసులో మనీలాండరింగ్ విచారణకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ నెల రోజుల క్రితం అరెస్టు చేసింది. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఆయనకు నిరాశే ఎదురైంది. సీఎం అరెస్టును సమర్థించేందుకు ఈడీ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని దిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. అరెస్టు విషయంలో దర్యాప్తు సంస్థను నిందించలేమని పేర్కొంది. మనీలాండరింగ్‌పై ఈడీ ఆధారాలు చూపించిందని, 2022 గోవా ఎన్నికలకు రూ.45 కోట్లు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని పేర్కొంది. తాజాగా కోర్టు ఆయనకు ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించారు.మద్యం దుకాణాల వ్యాపారులకు లైసెన్సులు మంజూరుచేయడానికి వారి నుంచి ఆప్ నాయకులు రూ.100 కోట్లు తీసుకున్నారని సీబీఐ, ఈడీ ఆరోపించాయి. ఈ విధానం ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా, కొందరు మద్యం వ్యాపారులకు అనుకూలంగా ఉందని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. కేజ్రీవాల్‌తోపాటు ఆప్ నేత మనీష్ సిసోడియా ఇదే కేసులో గతేడాది ఫిబ్రవరి నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులో జైలు శిక్ష అనుభవించిన మరో ఆప్ నేత సంజయ్ సింగ్ ఇటీవల బెయిల్ పై బయటకు వచ్చారు.



## ఇజ్రాయిల్ హై అలర్ట్

మార్గాన్ని వాడడం లేదని చెప్పింది. టెహ్రాన్ నుంచి వచ్చి వెళ్లే విమానాలను రద్దు సస్పెండ్ చేసినట్లు లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ పేర్కొన్నది. ఏప్రిల్ 18వ తేదీ వరకు విమానాల రాకపోకలు ఉండదని, ఇరానియన్ ఎయిర్ స్పేస్‌ను కూడా వాడడం లేదని లుఫ్తాన్సా చెప్పింది.

**ఇరాన్ ఏక్షణాన్నైనా దాడి చేయొచ్చు:బైడెన్**

వాషింగ్టన్: ఏ క్షణంలోనైనా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయొచ్చన్న సంకేతాలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. టెల్‌అవీవ్‌పై క్షిపణులతో విరుచుకుపడేందుకు టెహ్రాన్ సమాయత్తమైందన్న నిఘా వర్గాల సమాచారం ధ్రువీకరించేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు.ఏ మాత్రం ఆలస్యం చేయకుండా దాడి చేస్తారని ఆయన అంచనా వేశారు. "నేను రహస్య సమాచారం జోలికి వెళ్లాలనుకోవడం లేదు. దాడికి మాత్రం ఎంతో సమయం లేదని నా అంచనా. ఇజ్రాయెల్‌ను రక్షించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. ఇరాన్ విజయం సాధించదు" అని స్పష్టం చేశారు. "చేయకండి" అంటూ ఒక్క పదంలో ఇరాన్‌కు సందేశం పంపారు.తాము ఇజ్రాయెల్ ఫిరంగి దళంపై డజన్ల కొద్ది క్షిపణులను ప్రయోగించామని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ప్రకటించింది. దక్షిణ లెబనాన్‌లోని ఆ గ్రూప్ స్థావరాలపై ఇటీవల ఇజ్రాయెల్ సేనలు జరిపిన దాడులకు ప్రతీకారంగా వీటిని చేపట్టినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యం అప్రమత్తమైంది. తన మిత్రదేశంతో పాటు తన బలగాలను రక్షించుకునేందుకు విధ్వంసక నౌకలను, అదనపు సైనిక సామగ్రిని పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఒకవైపు సైనిక సన్నద్ధతను పెంచుతూనే.. మరోపక్క ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు దౌత్య ప్రయత్నాలను తీవ్రతరం చేసింది.కొద్దిరోజుల క్రితం సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడిలో రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన కీలక సైనికాధికారులు మృతి చెందినప్పటి నుంచి ఇరాన్ ఆగ్రహంతో రగులుతోంది. ఇజ్రాయల్‌పై దాడి తప్పదని హెచ్చరిస్తోంది. అలాగే తమ మధ్యలో అమెరికా తలదూర్చకూడదని కోరింది. ఇదే జరిగితే.. ఇజ్రాయెల్- హమాస్‌ల వరకు పరిమితమైన ప్రస్తుత యుద్ధం.. మొత్తం పశ్చిమాసియాకు విస్తరించే అవకాశం ఉందని అగ్రరాజ్యం ఆందోళన చెందుతోంది.



## నేడు బీజేపీ 'సంకల్ప పత్ర్'



రాగా.. ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో-ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో-కోఆర్డినేటర్‌గా ఉన్నారు.వాటన్నింటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందిన కీలక హామీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పంచ న్యాయాలు, 25 గ్యారంటీలను అందులో ప్రకటించింది. ఇక దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రిలీజ్ కానున్నాయి. ఈసారి 400కు పైగా సీట్లు సాధిస్తామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రతిపక్షాల ఇండియా కూటమి కూడా విజయకేతన ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరోవైపు దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు 'న్యాయ పత్ర' పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది.

## రాజకీయంగా ఎదుర్కోలేక లీకు వార్తలు

### కాంగ్రెస్ , బిజెపిల దుష్టపన్నాగం

### మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విమర్శ

మెదక్,ఏప్రిల్13 (ప్రజా మంటలు):

తనను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక మీడియాకు లీకులు ఇచ్చి, తప్పుడు వార్తలు రాయించి లబ్ది పొందాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నిస్తున్న తీరు సిగ్గు చేటని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పోటీ కూడా చేయని తనను ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్నట్టు కథలు అల్లి ప్రచారం చేయడం బట్ట కాల్చి మీద వేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఓటమి తప్పదని గ్రహించి రెండు పార్టీలు చేతులు కలిపి తనను ఓడించాలని దుష్ట పన్నాగం పన్నుతున్నాయన్నారు. సిద్దాంతాలు, విలువలు గాలికి వదిలి ప్రజల్ని మభ్యపెట్టే స్థాయికి దిగజారాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా, కలెక్టర్‌గా ప్రజలకు నిజాయతీగా సేవలు అందించానని చెప్పుకొచ్చారు. ప్రజా సేవకుడిగా ఇంకా ఎక్కువ సేవలు అందించడానికి ప్రత్యక్ష రాజకీయంలోకి వచ్చానని వెల్లడించారు. పేద విద్యార్థులకు విద్య అందించేందుకు, స్కిల్ డెవలపమెంట్ కార్యక్రమాల కోసం వంద కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు ప్రకటించానని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి సేవలు అందిస్తా అని మాట ఇచ్చానన్నారు. తాను ఓట్ల కోసం అబద్దాలు చెప్పే వ్యక్తిని కాదని... నీచ రాజకీయాలు చేసే వ్యక్తిని కాదున్నారు. ఈ విషయం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు. ప్రజల అభిమానం మెండుగా ఉన్న తనపై విమర్శలు చేయడానికి ఎలాంటి అవకాశం లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నాయని.. తన మనో స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు తన వైపే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు వార్తల పుకార్లు వ్యాప్తి చేయడం మాని విధానాలు సిద్దాంతాల పరంగా ఎన్నికల్లో తలపడదామని మెదక్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు వెంకట్రామరెడ్డి విజ్ఞప్తి చేశారు.





## నివురుగప్పిన నిప్పులా పశ్చిమాసియా

**- ఇరాన్ అదుపులో వాణిజ్య నౌక - ఓడలో 17 మంది భారతీయులు..!**

ఇజ్రాయెల్ (ప్రజా మంటలు): ఇజ్రాయెల్ - ఇరాన్‌ల మధ్య తార స్థాయికి చేరిన ఉద్రిక్తతలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఈ పరిణామాల నడుమ హోర్మూజ్ జలసంధి సమీపంలో ఓ వాణిజ్య నౌకపై దాడికి దిగిన ఇరాన్ కమాండోలు దాన్ని స్వాధీనం చేసుకోవడం గమనార్హం.ఆ నౌకలో 17 మంది భారతీయులు ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే వారి విడుదల కోసం ఇరాన్ అధికారులతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మరోవైపు ఈ ఘటనపై స్పందించిన ఇజ్రాయెల్.. వివాదాన్ని తీవ్రతరం చేయడం వల్ల ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.హెలికాప్టర్ సాయంతో నౌకను వెంబడించిన నేవీ ప్రత్యేక బలగాలు దాన్ని నియంత్రణలోకి తీసుకున్నట్లు టెహ్రాన్ మీడియా తెలిపింది. అంతకుముందు బ్రిటన్‌కు చెందిన యూకే మారిటైమ్ ఏజెన్సీ కూడా నౌక సీజ్ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుతం దాన్ని ఇరాన్ ప్రాదేశిక జలాల వైపు మళ్లించిట్లు సమాచారం. పోర్చుగల్ జెండాతో ఉన్న ఆ వాణిజ్య నౌకను.. ఇజ్రాయెల్ కుబేరుడు ఇయాల్ ఒఫర్ 'జోడియాక్' సంస్థకు చెందిన ఎంఎస్‌సీ ఏరిస్‌గా భావిస్తున్నారు.కొద్దిరోజుల క్రితం సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడిలో రివల్యూషనరీ గార్డ్ దళానికి చెందిన కీలక సైనికాధికారులు మృతి చెందారు. దీంతో ఇజ్రాయెల్‌పై ఆగ్రహంతో రగులుతోన్న ఇరాన్.. ప్రతిదాడి తప్పదని హెచ్చరిస్తోంది. అలాగే తమ మధ్యలో అమెరికా తలదూర్చకూడదని కోరింది. ఇదే జరిగితే.. ఇజ్రాయెల్- హమాస్‌ల వరకే పరిమితమైన ప్రస్తుత యుద్ధం.. మొత్తం పశ్చిమాసియాకు విస్తరించే అవకాశం ఉందని అగ్రరాజ్యం ఆందోళన చెందుతోంది.

## ప్రచారానికి 'తియ్యటి' విరామం..

**– సీఎం స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి సీట్లు కొన్న రాహుల్**



చెన్నై (ప్రజా మంటలు): తమిళనాడు పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి.. ఓ 'స్వీట్' గిఫ్ట్ తీసుకున్నారు. ఆ కానుకను అందుకున్న సీఎం.. రాహుల్ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.రాహుల్‌ను చూసి షాపు సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు. కొయంబత్తూరులో స్టాలిన్‌తో కలిసి రాహుల్ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే.

## విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు - జైశంకర్

పుణె (ప్రజా మంటలు): గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పే సరైన విధానమని తెలిపారు.ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు.. దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందన్నారు.మహారాష్ట్రలోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు. ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా.. పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు."పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేది. అయితే, 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది. అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరులోనే..! ముంబయి దాడుల తర్వాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారు. ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే.. చేయకపోవడమే వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ, 26/11 ముంబయి పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే.. తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం..?" అని జైశంకర్ అన్నారు."సరిహద్దులకు ఆవల ఉన్నాం కదా.. మనల్ని ఎవరూ టచ్ చేస్తారని ముష్కరులు అనుకుంటున్నారు. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులు ఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు.. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదు" అని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు.

## బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్ (ప్రజా మంటలు): బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు.శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.



## పజలను ఆదుకోవడంలో కాంగ్రెస్,బీజేపీలు విఫలం: హరీశ్‌రావు

హైదరాబాద్ (ప్రజామంటలు): ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, లోకసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమి లేదని.. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు.మాయమాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసునన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. దౌల్తాబాద్‌కు వచ్చేటప్పుడు మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయారని తెలిపారు. మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారన్నారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పీ వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితుడేనని, ఇక్కడి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. గతంలో దుబ్బాకలో అనాథలు రాధారాధికలకు అండగా ఉండి.. విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు.ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థికి ఘన విజయం అందిద్దామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుంచి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. జిల్లా నుంచే కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థికి ఆ పార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. మాయ మాటలు చెప్పే రఘునందన్‌ను రెండుసార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు.

## మోడీ లేకుంటే "రామమందిరం" నిర్మితమయ్యేదే కాదు ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే

మహారాష్ట్ర,ఏప్రిల్13 (ప్రజామంటలు): ప్రధాని నరేంద్రమోడీ లేకుంటే సుప్రీంకోర్టు ఆదేశించినా కూడా అయోధ్యంలో రామమందిర నిర్మాణం జరగకపోయేదని మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే శనివారం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాని మోడీకి, బీజేపీకి బేషరతుగా మద్దతు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమన్వయం కోసం మహాయుతి కూటమి(శివసేన-బీజేపీ-ఎన్సీపీ)తో సంప్రదింపులు జరిపే నాయకుల జాబితాను ఎంఎన్ఎస్ సిద్ధం చేస్తుందని ఆయన చెప్పారు. ఎంఎన్ఎస్ నాయకులు కూటమి మద్దతు ఉన్న అభ్యర్థుల కోసం ప్రచారంలో పాల్గొంటారని, వారి తరుపున ప్రచారం చేస్తారని ఆయన చెప్పారు.48 మంది ఎంపీలు ఉన్న మహారాష్ట్రలో ఏప్రిల్ 19 నుంచి మే 20 మధ్య ఐదు దశల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. నరేంద్రమోడీ లేకుంటే సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా రామమందిరం నిర్మించబడేది కాదని, ఇది పెండింగ్ సమస్యగా మిగిలిపోయేదని థాకరే అన్నారు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేసిన తర్వాత రామమందిర నిర్మాణం పెండింగ్‌లో ఉందని ఠాక్రే చెప్పుకొచ్చారు. "కొన్ని విషయాలను ప్రశంసించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు అసమర్థ నాయకత్వం, మరోవైపు బలమైన నాయకత్వం ఉంది. కాబట్టి మేము నరేంద్రమోడీకి మద్దతు ఇవ్వాలని భావించాము" అని రాజ్ ఠాక్రే అన్నారు. బీజేపీకి మద్దతు ఇవ్వడంపై ఉద్ధవ్ ఠాక్రే శివసేన విమర్శించడంపై రాజ్ ఠాక్రే స్పందిస్తూ.. వారికి కామెర్లు ఉన్నాయని అన్నారు. మహారాష్ట్రలో తమకు కొన్ని డిమాండ్లు ఉన్నాయని, మరాఠీకి శాస్త్రీయ భాషా హోదా కల్పించడంతో పాటు రాష్ట్రంలో కోటల్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రధాని మోడీ గుజరాత్ నుంచి వచ్చినందుకు ఆయనకు ఆ రాష్ట్రం అంటే ఇష్టమని, అదే విధంగా ఇతర రాష్ట్రాలపై కూడా దృష్టిసారించాలని రాజ్ ఠాక్రే కోరారు.

## ఓటు హక్కు వినియోగంపై వినూత్న కార్యక్రమం సంకల్ప పత్రాలతో విద్యార్థులకు అవగాహన



హైదరాబాద్,ఏప్రిల్ 13 (ప్రజామంటలు): ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం. పారదర్శక పాలన కావాలన్నా.. మంచి నాయకులు పరిపాలించాలన్నా ఓటుతోనే సాధ్యం. అలాంటి బృహత్తర బాధ్యతను గుర్తుచేస్తూ.. ఓటు హక్కు వినియోగంపై సంకల్ప పత్రాల పేరుతో పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో అవగాహన చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో ఎలాంటి ఎన్నికలైనా ఓటు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఎన్నికల సంఘం ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచే దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ర్యాలీలు, అవగాహన సదస్సులు వంటి అవగాహన కార్యక్రమాలను ఎన్నికల కమిషన్ చేపడుతోంది. అయితే యాదాద్రి జిల్లాలో ఓటు హక్కు వినియోగంపై ఎన్నికల కమిషన్ పాఠశాల విద్యార్థులను కూడా భాగస్వాములను చేసింది. రాజపేట పాఠశాల విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రుల్లో చైతన్యం రావాలని ఆకాంక్షిస్తూ వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల పర్వం దేశానికి గర్వం. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు.. అని కరపత్రాలను ముద్రించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి.. తమ తల్లిదండ్రులతో చదివించి బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన సంకల్ప కరపత్రాలను ఎన్నికల అధికారులు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సంకల్ప పత్రాలను ఇంటికి తీసుకువెళ్లి తల్లిదండ్రులతో చదివించాలని టీచర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. సంకల్ప కరపత్రాల్లో ముద్రించారు. పోలింగ్ రోజున మరోసారి గుర్తు చేస్తామని విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సంకల్ప పత్రాల్లో ముద్రించారు. ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్తంభం లాంటిదని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు వినియోగంపైనా, ప్రాధాన్యతపైనా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రులను చైతన్య పరిచే దిశగా చేపట్టిన కార్యక్రమాల్లో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయడం పట్ల అధికారులను అభినందిస్తున్నారు.

## అందరికీ అందుబాటులో ఉండే వినోద్ కుమార్‌ను ఎం.పి. గా గెలిపించుకుందాం : డా. ఎర్రబెల్లి తిరుమల్ రావు



హుజురాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు): తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావంతుడు, న్యాయవాది కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని ఎన్నికల్లో అతడిని గెలిపించాలని కోరుతూ శనివారం హుజూరాబాద్ పట్టణంలో ఆయన బంధువులు ప్రచారాలు నిర్వహించారు. వినోద్ కుమార్ వియ్యంకుడు డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల రావు స్కూల్స్, కాలేజెస్ కరస్పాండెంట్స్ తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి వినోద్ కుమార్ అని, గతంలో ఆయన ఎంపీగా ఉన్న సమయంలో తెలంగాణ సమస్యలపై పార్లమెంటులో ప్రభుత్వాన్ని నిలదీశారని అన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్ర సమస్యలపై ప్రశ్నించే వినోద్ కుమార్ ను గెలిపించడం వల్ల కరీంనగర్ పార్లమెంటు తోపాటు రాష్ట్రానికి మేలు జరుగుతుందని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం ఆయనను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల కరస్పాండెంట్లు ముచ్చనారాయణ రెడ్డి, కోరం సంజీవరెడ్డి, సుంకిశాల సంతోష్ రావు , బి. రాజ్ కుమార్, పి. కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, పి. విజయపాల్ రెడ్డి, ఎం. ప్రసాద్ , రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవాన్ని విజయవంతం చేయండి



ఎల్కతుర్తి ఏప్రిల్ 13 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉదయం: 8:00 గం. డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు పుష్పలతో 134వ జయంతోత్సవము ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ కమిటి ఆద్వర్యములో ప్రతి గ్రామా కాంగ్రెస్ కమిటి నాయకులు కార్యకర్తలు పుష్పములు, పూలమాలలతో పాల్గొని జయంతోత్సవాన్ని విజయవంతము చేయగలరని కోరుకుంటున్నాను. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉదయం 8-30 మన పొన్నం ప్రభాకరన్న నిరసన దిక్ష కు సంఘీభావంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యములో, 10 సం. కాలం లో కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రజ వ్యతిరేకపాలనకు ఖండిస్తూ నిరసన దిక్ష కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనగలరు. మీ శ్రేయోబిలాషి. ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజి అధ్యక్షులు సుక్కినే సంతాజి టిపిసిసి సభ్యులు బొమ్మనపెల్లి అశోక్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు (బొల్లి పోగు) డా: రమేష్ బాబు, శనిగరపు. వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ సెల్ ప్రధాన కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.

## నేడే అంబేద్కర్ జ్ఞాన జ్యోతి యాత్ర


**వరంగల్ ఎంజీఎం సెంటర్ నుండి హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వరకు**

హనుమకొండ ఏప్రిల్ 13 (ప్రజామంటలు): జై భీమ్ మిత్రులార భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల ఆశాజ్యోతి విశ్వవిఖ్యాత ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14న వరంగల్ ఎంజీఎం సెంటర్ నుండి హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ జ్ఞాన జ్యోతి యాత్రను నిర్వహించటం జరుగుతుంది. కావున అంబేద్కర్ వాదులు దళితులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ యొక్క యాత్రలో గౌరవనీయులు పెద్దలు వర్ధన్నపేట శాసనసభ్యులు మాజీ ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తారు. ఈ యొక్క యాత్రకు 100 డప్పు వాయిద్యాలను వందమంది మహిళ దాండియా మహిళ కళాకారులు 2000 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. అంబేద్కర్ వాదులంతా పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాము.

## రాహుల్ గిఫ్ట్‌కు ఉద్వేగానికి లోనైన సీఎం స్టాలిన్

కోయంబత్తూరు,ఏప్రిల్13 (ప్రజామంటలు): ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి నడుస్తోంది. నేతలంతా ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులో ఇండియా కూటమి తరఫున ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. కోయంబత్తూరులో కూటమి బహిరంగ సభకు వెళ్లాల్సి ఉండగా.. మార్గమధ్యంలో ఓ స్వీట్ షాపు వద్ద ఆగారు రోహుల్. రోడ్డు డివైడర్ క్రాస్ చేసి ఆ షాపులోకి వెళ్లడంతో.. అక్కడున్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. అక్కడి స్పెషల్ స్వీట్‌ను టేస్ట్ చేసిన రాహుల్.. షాపు ఓనర్, అక్కడి వర్కర్స్‌తో కాసేపు ముచ్చటించారు. ఆపై వారితో ఫోటోలు దిగారు. ఈ క్రమంలో రాహుల్ అక్కడ స్పెషల్‌గా లభించే ఒక కిలో మైసూర్‌పాక్ కొనుగోలు చేశారు. అయితే, కొనుగోలు చేసిన స్వీట్స్ ప్యాకెట్ ఎవరి కోసం అని అడగ్గా.. మై బ్రదర్ స్టాలిన్ కోసం అని రాహుల్ చెప్పారు . అనంతరం, కూటమి తలపెట్టిన పబ్లిక్ మీటింగ్ వద్దకు వెళ్లిన రాహుల్.. ఆ మైసూర్‌పాక్ స్వీట్ ?బాక్స్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందించారు. ఈ సందర్భంగా తన కోసం స్వయంగా రాహుల్ స్వీట్స్ తేవడంతో స్టాలిన్ ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఉద్వేగంతో రాహుల్‌ని హత్తుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాహుల్-స్టాలిన్ మధ్య బాండింగ్ చూసి.. కాంగ్రెస్, డీఎంకే కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కల్మషం లేని మనసు అని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

## పాక్‌లో హిందూ చారిత్రక ఆలయం కూల్చివేత




ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్,ఏప్రిల్13 (ప్రజామంటలు): అఖండ భారత దేశం నుంచి పాకిస్తాన్ నుంచి విడిపోయిన తర్వాత అనేక ప్రసిద్ధి హిందూ దేవాలయాలు ఆ దేశంలో ఉన్నాయి. అయితే వాటి పోషణ లేక కాలక్రమంలో కొన్ని ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. తాజాగా పాకిస్థాన్ ఆఫ్ఘన్ సరిహద్దు సమీపంలో ఓ హిందూ దేవాలయాన్ని కూల్చివేశారు. దీని స్థానంలో వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. ఆలయ నిర్మాణ పనులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని అధికారులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి విషయాన్నీ ఓ జర్నలిస్టు బయట పెట్టడంతో ప్రపంచానికి తెలిసింది. ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో ఒక చారిత్రక దేవాలయం ఉంది. భారతదేశం-పాకిస్థాన్ విభజన తర్వాత ఈ ఆలయాన్ని మూసివేశారు. ఇప్పుడు ఈ ఆలయాన్ని కూల్చివేసి ప్రస్తుతం ఇక్కడ వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ విషయమై పాక్ జర్నలిస్టు ఇబ్రహీం షిన్వారీ మాట్లాడుతూ.. కోటల్ బజార్‌లో ఓ దేవాలయం ఉండేదని చెప్పారు. విభజన తర్వాత స్థానిక హిందువులు భారతదేశానికి తరలి వెళ్లారు. అనంతరం ఈ ఆలయాన్ని మూసివేశారు. 1992లో అయోధ్యలో వివాదాస్పద కట్టడాన్ని కూల్చివేసినప్పుడు కొందరు వ్యక్తులు ఆలయాన్ని ధ్వంసం చేశారని అన్నారు. అంతేకాదు ఆయన తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆలయానికి సంబంధించిన కథలు విన్నామని గుర్తు చేసుకున్నారు. మరోవైపు ముస్లిమేతరుల మతపరమైన ప్రాముఖ్యత కలిగిన చారిత్రక కట్టడాలను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పాకిస్థాన్ హిందూ దేవాలయ నిర్వహణ కమిటీ హరూన్ సర్బాడియాల్ అన్నారు. అదే సమయంలో లాండి కొటాల్ మార్కెట్‌లోని పాత దుకాణాల మరమ్మతులకు బిల్డర్‌కు ఎన్‌ఓసి జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఖైబర్ జిల్లాలో తమ వద్ద ప్రామాణికమైన, క్రమబద్ధమైన రెవెన్యూ రికార్డులు లేవని అధికారులే అంగీకరించడం ఆశ్చర్యకరం. ఆలయ స్థలంలో నిర్మాణం గురించి తనకు తెలియదని లాండి కోటల్‌కు చెందిన పట్వారీ జమాల్ అఫ్రిది అన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఆ స్థలంలో ఏ ఆలయం ఉన్నట్లు ఎటువంటి ప్రస్తావన లేదని చెప్పారు. మతపరమైన మైనారిటీల పట్ల ప్రభుత్వం తన బాధ్యతలను నెరవేర్చడంలో విఫలమైతే.. దేశంలోని అన్ని ప్రార్థనా స్థలాలు, చారిత్రక కట్టడాలు కనుమరుగవుతాయని ఆయన అన్నారు.




# ఓట్ల కోసం అంబేడ్కర్ జపం !

దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజల మధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసు కోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయన కు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడు కుంటున్నారు. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్ఛరించకుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలుగానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా..ఓహో అంటూ కాలం గడుపుతున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహాను భావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి. అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం.



## వేయి ఉదయాల సూర్యుడు!!

(నేడు అంబేడ్కర్ జయంతి)

అంటరానితనాన్ని విద్యతో కడుక్కొని
జీవన శిఖరాలధిరోహించిన సమతా
శిఖరం అంబేడ్కరుడు..
సాటి మనిషిని మనిషిగా గుర్తించే
సమసమాజ స్థాపనకు కలలు కన్న
నిజ దార్శనికుడు..
రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా
కీలక పాత్రలో మార్గదర్శి అయ్యేడు..
అణచివేయబడ్డ అట్టడుగువర్గాల కోసం
అహరహం శ్రమించి మానవత్వమే
మనిషితత్వం కావాలని నినదించేడు..
ఎంత ఎదిగి ఒదిగినా వదలని కుల
పంకిలాన్ని చూసి నివ్వెరపోయేడు..
హిందువుగా పుట్టినా హిందువుగా
మరణించనని బుద్ధం శరణం గచ్ఛామి
అంటూ బౌద్ధుడయ్యేడు..
నిష్కల్మష సంఘసంస్కర్తగా స్వాతంత్ర్య
ఉద్యమంలో భారత రాజకీయాల్లో
తనదైన శైలిలో విఖ్యాతి పొందేడు..
బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా
వెలుగులు చిమ్ముతూ అసలైన
అభ్యుదయవాదిగా గుర్తించబడి
అందరి
గుండెల్లో శాశ్వత చైతన్యమై..
చైత్యభూమి
నుండే సకల భారతావనికి
వెలుగయ్యేడు..

- భీమవరపు పురుషోత్తమ్
రాజమండ్రి ,
9949800253

# దళితులంటే అప్పట్లో ఛీత్కారమే

## అంబేడ్కర్‌కూ తప్పని అవమానాలు - జీవితంలో అనేక ఒడిదుడుకులు

**ముంబై, ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** 1927లోనే మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగేందుకు వీలు లేని కాలమది. అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేడ్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడుగా ఉన్న బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి అంబేడ్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు. ఆ ఉత్సవాలలో అంబేడ్కర్ ప్రసంగిస్తూ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు. ఈ ఒక్క మాట చూస్తే ఆనాడు అస్పృశ్యత ఎంత విశృంఖలంగా ఉందో చెప్పవచ్చు. బాల్యంలో అంబేడ్కర్ ఎదుర్కొన్న అంటరానితన సమస్య అంతా ఇంతా కాదు. ఆనాడు మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్‌కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలుకొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్‌ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్‌ను అవమానాలకు గురిచేశారు. 16వ ఏటనే పెద్దలు అంబేడ్కర్‌కు పెళ్ళి చేశారు. అంబేడ్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబా నికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. 1956 అక్టోబరు 14న నాగ్‌పూర్‌లో అంబేడ్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు. రామ్‌జీ సతారా వదలి పిల్లల చదువు కోసం బొంబాయి చేరాడు. భీమ్‌రావ్ ఎల్ఫిన్‌స్టన్ హైస్కూల్‌లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదువుకోవాలని ఆశించాడు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివాడు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరాడు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా' అను పేరుతో ప్రచురించబడింది. 1917 లో డాక్టర్ అంబేడ్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. ఒప్పందం మేరకు మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేడ్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయంచేసి అంబేడ్కర్ ని పై చదువులకి విదేశాలకు పంపించిండు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేడ్కర్, బార్-ఎట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. ఆ తరవాత జరిగిన పరిణమాలు అంబేడ్కర్‌ను గొప్ప నేతగా అంతా గౌరవించారు.





# బ్రతుకు పాఠాలు

ఈరోజు మనందరికీ బ్రతుకు పాఠాలు నేర్పించిన సూరయ్య మాస్టర్ గారి రిటైర్మెంట్. మనమందరము బాధపడాల్సిన రోజు .ఒక గొప్ప వ్యక్తిని దూరం చేసుకుంటున్న సమయాన, ఆ మహానుభావుడి ఆశయాలు నెరవేరుస్తూ ఆయన చూపిన దారిలో నడుద్దాం. తను చెప్పిన అక్షర లక్షల మాటలను తప్పకుండా పాటిద్దాం." అని ప్రశాంత్ వేదిక మీద నుండి చెప్పగానే, ఆ ప్రాంతమంతా ఒక్క నిమిషం నిశ్శబ్ద%శ% రాజ్యమేలింది. అందరు తమ ఆత్మీయ మాస్టర్ సూరయ్యను ఘనంగా సన్మానించారు.

అది గంగాపురం ప్రభుత్వ పాఠశాల .బదిలీపై వచ్చిన సూరయ్య మాస్టారు ఊర్లోకి అడుగు పెట్టగానే , ఎక్కడ చూసినా బడికి వెళ్లి చదువుకునే పిల్లలు ఆటలాడుతూ, తిరుగుతూ ఉండడం చూసి ఎంతో బాధపడ్డారు. మనసులో ఎంతో మదన పడ్డాడు. వారిని చూసినప్పటి నుండి మనసులో మనసు లేదు.పాఠశాలకు చేరుకున్న మాస్టారుకు బడిలో పదిమంది మాత్రమే పిల్లలు కనిపించారు. మిగతా పిల్లలు ఎందుకు రావట్లేదు అని అడిగితే " మాకు తెలియదు సార్, రోజు ఇంతే వాళ్ళ అమ్మానాన్నలకు బడికి వెళ్తున్నామని చెప్పి ఆడుకుంటారు". పిల్లల మాటలు నిజంగానే అనిపించాయి మాస్టారుకు .

మరుసటి రోజు ఆటలు ఆడుతున్న పిల్లలను ఇతర విద్యార్థుల సహాయంతో బడికి తీసుకొచ్చి ఒక గదిలో కూర్చుండ పెట్టారు. మాస్టారు వారందరినీ ప్రేమతో ఆప్యాయంగా పలకరించి ప్రేరణ ఇచ్చే మాటలను ఇలా చెప్పాడు,"పిల్లలు మీరందరూ చేసేది తప్పు .మీ తల్లిదండ్రులు మీరు బడికి వెళ్తున్నారని అనుకుంటే, మీరేమో బడికి ఎగనామం పెట్టి వీధుల్లో ,సందుల్లో ఆటలాడుతున్నారు ఇది నేను ప్రత్యక్షంగా చూశాను. ఇది చాలా తప్పు. మీ అమ్మానాన్నలు చదువుకోలేదు కాబట్టి కష్టపడి పనిచేస్తున్నారు. మీరు వారిలాగా పనిచేయకూడదు.బాగా చదువుకోవాలి" అని కష్టపడి మీకు పుస్తకాలు పెన్నులు బట్టలు కొనిచ్చి, బడికి పంపితే మీరేమో ఇలా చేయడం నాకు నచ్చలేదు. మీరు గొప్ప వాళ్ళు అవుతారనే నమ్మకం అమ్మానాన్నలకు ఉంది .ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి .



మీరు గొప్ప వాళ్ళు కావాలి. వృద్ధిలోకి రావాలి అంటే క్రమం తప్పకుండా పాఠాలు నేర్చుకోవాలని" సూరయ్య మాస్టారు చెప్పగానే పిల్లలలో ఆలోచన మొదలైంది .వారి కళ్ళల్లో పశ్చాత్తాపం కనిపించింది.

వెంటనే వారందరూ మాస్టారు "మా అజ్ఞానాన్ని తొలగించి మాకు మంచి మాటలు చెప్పారు. జీవితమంటే ఏమిటో మీ మాటలతో అర్థమైంది. మీరు చెప్పినట్లు తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడతాం "అని చెప్పారు. తన మాటలు విని మారినందుకు ఎంతో సంతోషించాడు సూరయ్య మాస్టారు. మరుసటి రోజు నుండి క్రమం తప్పకుండా బడికి వచ్చి చదివి మంచి విద్యార్థు లుగా పేరు తెచ్చుకున్నారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించారు .అందుకే సూరయ్య మాస్టర్ అంటే విద్యార్థులందరికీ అభిమానం.


నీతి: "గొప్ప భవిష్యత్తుకు పునాది బడిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలే".

-యాడవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట, 9441762105

# ప్రతిష్టాత్మకం..

# అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనం

## దేశంలోనే అత్యున్నత బాబా సాహెబ్ విగ్రహం



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహం ఆవిష్కరణ జరిగి ఏడాది గడిచింది. భారాస వ్యవస్థాపక అధినేత, గత ప్రభుత్వాధినేత కేసీఆర్ చేతుల మీదుగా గత సంవత్సరం అంబేడ్కర్ జన్మదినమైన ఏప్రిల్ 14న విగ్రహావిష్కరణ కార్యక్రమంజరిగింది. ఈ విగ్రహం భారత దేశంలోనే అత్యున్నత అంబేడ్కర్ విగ్రహం కావడం తెలంగాణకే గర్వకారణం.

భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త, సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్రకారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేడ్కర్ విగ్రహాన్నిహైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ తీరంలో ఎన్టీఆర్ గార్డెన్ కు ఆనుకుని ఉన్న స్థలంలో ఏర్పాటు చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఉన్న అంబేడ్కర్ విగ్రహాల్లో ఇదే ఎత్తైనది. పార్లమెంటు ఆకారంలో 50 అడుగుల పీఠాన్ని నిర్మించి, దాని పైన అంబేడ్కర్ లోహ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 11.80 ఎకరాల స్థలాన్ని దీనికోసం కేటాయించారు.

125 అడుగుల ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహం
2016 ఏప్రిల్ 14న శంకుస్థాపన గావించారు. పద్మభూషణ్ రామ్ వంజి సుతార్ విగ్రహ రూప శిల్పిగా, దేశం లోనే అతి ఎత్తైన అంబేడ్కర్ విగ్రహం 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేశారు. బేస్‌మెంట్ ఎత్తు 50 అడుగులు, వెడల్పు 45.5 అడుగులు, వినియోగించిన స్టీల్ 791 టన్నులు,ఇత్తడి 96 మెట్రిక్ టన్నులు, మొత్తం వ్యయం రూ.146 కోట్లతో 425మంది శ్రామికులు పని చేశారు.
36 ఎకరాల్లో అంబేడ్కర్ స్మృతివనంలో రాక్ గార్డెన్, ల్యాండ్ స్కేపింగ్, ప్లాంటేషన్, మెయిన్ ఎంట్రెన్స్, వాటర్ ఫౌంటేన్, సాండ్ స్టోన్ వర్క్, జిఆర్‌సి, గ్రానైట్ ఫ్లోరింగ్, లిఫ్ట్ ఏర్పాటు చేశారు. నాడు ఏప్రిల్ 14నాటి విగ్రహ విష్కరణ కార్యక్రమం కోసం రూ. 10 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అంబేడ్కర్ మనవడు ప్రకాశ్ అంబేడ్కర్, నాటి బీఆర్ఎస్ ఎంపీలు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు అయినారు.

## అంబరాన్ని అంటిన రవీంద్ర ప్లే స్కూల్ ఉత్సవ్-2కె24 సంబరాలు

జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):



పట్టణంలోని రవీంద్ర ప్లే స్కూల్ లో ఘనంగా " రవీంద్ర ఉత్సవ్ -2కె24" పేరిట 11వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు కనువిందు చేసాయి. వినాయక, శివ తాండవం మరియు చిన్నారుల భరతనాట్యం, లతో పాటు విద్యార్థుల తల్లులు చేసిన నృత్యాలు, నర్సరీ పిల్లలు అమ్మ పాట పైన వారి తల్లులతో చేసిన నృత్యాలు అలరించాయి. ముఖ్యంగా "తల్లి" విలువను గుర్తు చేస్తూ చేసిన నాటిక పోషకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు మరియు పాఠశాల డైరెక్టర్ బి. శ్రీధర్ రావు - రజిత, హరిచరణ్ రావు, మౌనిక- హారి చరణ్ రావు,కిషన్, రాజు తో పాటు పోషకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన కాంవోక్-2కె24 ఆర్ కెడిసి స్నాతకోత్సవం

జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):




రామకృష్ణ డిగ్రి, పి.జి కళాశాల స్నాతకోత్సవ వేడుకలు (కాంవోక్-2కె24) శనివారం స్థానిక వాసవీ కల్యాణ మంటపంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా ఫేర్ వెల్ పార్టీ,సిగ్నేచర్స్ డే కార్యక్రమాలు కూడా ఎంతో అట్టహాసంగా జరిగాయి. రామకృష్ణ మరియు ఎన్.ఎస్.వి విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.వి మరియు రామకృష్ణ విద్యాసంస్థల డైరెక్టర్ పల్లెర్ల నరేశ్, రామకృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, పి.జి. ప్రిన్సిపాల్ వెంకట రమేశ్ ప్రభృతులు వేదిక నలంకరించారు. వేదికపై ఉన్న పెద్దలు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ బి. మల్లేశం, లెక్చరర్లు ఎమ్. శ్రీనివాస్, యం.డి. అఫ్సర్, జె. రాకేశ్ లు తమతమ ప్రసంగాల ద్వారా విద్యార్థులను ఆలోచింపజేసేలా తగు సూచనలు, సలహాలనిచ్చారు. విద్యార్థులంతా కళాశాలతో తమకున్న అనుబంధాన్ని తెలియజేస్తూ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. స్నేహ చిహ్నాలుగా టీషర్టులపై సంతకాలను తీసుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో పారా మిలిటరీ సెంట్రల్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

భీమదేవరపల్లి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):



లోకసభ ఎన్నికల సందర్భంగా శనివారం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళపల్లి, రత్నగిరి, గాంధీనగర్, మాణిక్యాపూర్ గ్రామాల్లో లోకసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ముందస్తుగా పారా మిలిటరీ సెంట్రల్ ఫోర్స్ సిఆర్పిఎఫ్ తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ప్రజలను ఇబ్బంది పెట్టినా, ఓటు హక్కు వినియోగించు కోకుండా భయభ్రాంతులకు గురి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు ఓటును నిర్భయంగా వినియోగించు కోవాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో బెల్ట్ షాపులు, గంజాయి, గుట్కా లాంటివి అమ్మినచో వారిపై ఎలక్షన్ నిబంధనల ప్రకారంగా చటారీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్స్, ట్రబుల్ మంగర్స్ ప్రజలను ఇబ్బంది పెట్టినచో సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం అందించాలని కోరారు. అనంతరం వాహనాలపై ముమ్మర తనిఖీలు నిర్వహించారు.




హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో తెలంగాణ రాష్ట్ర మాత్యసహకార సంఘం సమక్య చైర్మన్ గా ఎన్నికైన మెట్టు సాయి ని కుటుంభ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసిన పూస బాలకిషన్ దంపతులు

## అక్రమంగా చిట్టీలు నడిపిస్తున్న 8 మంది వ్యక్తులపై కేసు నమోదు

### ఎలాంటి లైసెన్సు అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):





జగిత్యాల జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్, ఐ పి యస్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి డి రఘుచందర్ పర్యవేక్షణలో ధర్మపురి సిఐ ఏ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో యస్ఐ లు ఆర్. ఉమా సాగర్, ఎం శ్రీధర్ రెడ్డి సిబ్బందితో రెండు టీములుగా ఏర్పడి తేదీ ఏప్రిల్ 13 రోజున ధర్మపురి పట్టణంలో 8 మంది వ్యక్తులు ఎలాంటి లైసెన్సు అనుమతి లేకుండా సామాన్య ప్రజలకు ప్రామిసరీ నోట్ల మీద నోట్బుక్ లో సంతకాలు తీసుకుని డబ్బులు ఇస్తూ అధిక వడ్డీ వసూలు చేస్తూ అధిక లాభార్జన పొందుతున్న, అక్రమంగా చిట్టిలు నడిపిస్తున్న వేముల సత్యనారాయణ, చుక్క శంకర్, ఆకనపెల్లి సంపత్, తోట రవి రాజు ఏ రాజన్న, బండపెల్లి సతయ్య, సాక సత్యనారాయణ, సిరిపతి రాజన్న, సయ్యద్ ఆసిఫ్, గుండ రమేష్ అను వారి ఇల్లులు, షాప్ లపై రైడ్ చేసి వారివద్ద నుండి 6,23,000 రూపాయల నగదు, 65-ప్రోమిసరి నోటులు, 23- బాండ్ పేపర్ లు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చెయ్యడం జరిగింది అని పోలీస్ లు తెలిపారు.

## ఘనంగా బీ.పీ. మండల్ వర్ధంతి

గొల్లపల్లి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):




గొల్లపల్లి మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల సత్యం మాట్లాడుతూ (ఓ బిసి) రిజర్వేషన్ పితామహుడు, బిహార్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత ప్రజా నాయకుడు 40 ప్రతిపాదనలతో మండల నివేదికను పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టాలని 1990వ సంవత్సరంలో ఆగష్టు 7వ తేది రోజు పార్లమెంట్ లో మండల్ నివేదికను ప్రవేశ పెట్టిన ఓబిసి రిజర్వేషన్ పితామహుడని అయన అన్నారు. దివంగత బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బిపి మండల్) అందరివాడు. అందరిలో కలిసి మెలిసి ఉండే మనిషి అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సాపురం రవీందర్, కచ్చు కొమురయ్య, గంగాధర నరేష్, సామల వీరస్వామి, ఆవుల లచ్చన్న, సందేవేని సతీశ్, ఆవుల వెంకటేష్ ,కాలువ కొమురయ్య, కొమల్ల జలంధర్, ఆవుల రాజన్న, మల్లయ్య, కన్ను, తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా నివాళి

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):



ధర్మపురి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, కీర్తిశేషులు దుద్దిల్ల శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారిని స్మరించుకొని నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు కాంత కుమారి , వేముల రాజేష్, చిలుముల లక్ష్మన్ జక్కు రవీందర్, సింహరాజు ప్రసాద్, అశెట్టి శ్రీను, వొజ్జల లక్ష్మణ్, సుముఖ్, సత్తన్న, రఫి యొద్దీన్, శ్రావణ్, అభి, రాపర్తి సాయి, బొడ్ల శ్రీను, భరత్, రాజు, రమణ, క్రాంతి, గోపి, గణేష్, సాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు

జగిత్యాల / హైదరాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో మర్యాద పూర్వకంగా కలిసి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పూల మొక్క అందజేసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన జగిత్యాల మున్నూరుకాపు సంఘ నాయకులు, అనంతరం మున్నూరుకాపు వర్తక వ్యాపారుల సంఘం 2024 డైరీని సిఎం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్నూరు కాపు సంఘం నాయకులు బండారి రాజ్ కుమార్, దీటి అంజయ్య పటేల్,అంగలి రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో బిపి మండల్ 42 వ వర్ధంతి వేడుకలు

### బిసి రిజర్వేషన్లకు మూలపురుషుడు బిపి మండల్

### గౌడ్ర కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుక రాజు

జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):



బిసి ల రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని జగిత్యాల జిల్లా గౌడ్ర కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుక రాజు అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గౌడ్ర కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుక రాజు ఆధ్వర్యంలో బీపీ మండల్ 42 వ వర్ధంతి , గౌడ్ర కాపర్ల సంక్షేమ సంఘం నాలుగో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్క రాజు మాట్లాడుతూ భారతదేశంలో అమలవుతున్న బీసీ రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని అతని చరిత్రను గత ప్రభుత్వాలు విస్మరించడం జరిగిందని విమర్శించారు. రానున్న రోజుల్లో బీపీ మండల్ చరిత్రను వెలికి తీసి ప్రతి మండల కేంద్రంలో బీపీ మండల్ విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. బీపీ మండల్ యాదవ కులంలో జన్మించి కేంద్ర స్థాయిలో ప్రభుత్వంపై పోరాటం చేసే స్థాయికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయం లోపల సఫలీకృతమయ్యాడని రాజు పేర్కొన్నారు. 40 సిఫార్సులతో కూడిన ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. అందులో కొన్ని మాత్రమే ఇప్పుడు అమలవుతున్నాయని తెలిపారు సమాజం అతని ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో అతని సిఫార్సులు అమలు చేసే విధంగా ప్రభుత్వ పెద్దలతో చర్చించి అమలు దిశగా ప్రయత్నం చేస్తామని రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు లచ్చన్న, తొట్ల లక్ష్మీరాజం, జక్కుల తిరుపతి, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై సిబ్బందికి అధికారుల అవగాహన

సికింద్రాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):




ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీగా ఉన్న సమయంలో ఇబ్బందులు లేకుండా వ్యవహరించాల్సిన తీరుపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు శనివారం సికింద్రాబాద్ సంగీత్ ఎక్స్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ట్రాఫిక్ డిస్ట్రిక్ట్ 1 అడిషినల్ డీసీపీ రంగారావు, నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు సిబ్బందికి పలు అంశాలపై అవేర్నెస్ నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీగా ఉన్న సమయంలో తప్పనిసరిగా రోడ్డుపైన, పాయింట్ వద్దే ఉండాలన్నారు. ట్రాఫిక్ సిబ్బందికి కేటాయించిన పాయింట్ వద్ద ఎవ్వరు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించకుండా చూడాలన్నారు. జంక్షన్ ల వద్ద, యూ టర్న్ ల వద్ద సిబ్బంది జాగ్రత్తగా ఉండి, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. నో ఎంట్రీ సమయంలో పెద్ద వాహనాలు వచ్చినట్లయితే పై అధికారులకు తెలపాలని సూచించారు. ఈసందర్భంగా సంగీత చౌరస్తాలో ఉన్న ట్రాఫిక్ సమస్యలు, రద్దీ తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెయింట్ జాన్స్ రోటరీ, క్లాక్ టవర్, రైల్వే స్టేషన్, వైఎంసీఏ ప్రాంతాల్లో పర్యటించి, ట్రాఫిక్ ను పర్యవేక్షించారు. డ్యూటీ సమయంలో ఏదేని సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు సిబ్బందికి సూచించారు.

## నేటి నుంచి అగ్ని మాపక వారోత్సవాలు

సికింద్రాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):



అగ్ని మాపక వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ ఫైర్ ఆఫీసర్ డి. మోహన్ రావు తెలిపారు. ఈనెల 14 ఆదివారం నేడు ఉదయం 10 గంటలకు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ ఫైర్ స్టేషన్ లో ఫైర్ కమోమోరేషన్ పేరేడ్ నిర్వహిస్తున్నామన్నారు. అగ్ని మాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఫైర్ యాక్సిడెంట్ లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా అగ్ని మాపక వారోత్సవాలకు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.






ఇబ్రహీంపట్నం మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మరియు జగిత్యాల బీఆర్ఎస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు. పాల్గొన్న కార్యకర్తలు, ప్రజలు.

## నిరుపేదలకు పెద్దన్నగా దాతల సహకారంతో ముందడుగు

### టీజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట ఏప్రిల్ 13 (ప్రజామంటలు):



జమ్మికుంట పట్టణానికి చెందిన సుమల కు గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్య సమస్యతో తల నాలుగు సార్లు ఆపరేషన్ చేయగా శారీరకంగా, మానసికంగా బాధపడుతు ఆర్దికంగా తీరని నష్టం వాటిల్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రాణప్రాయ స్థితి నుండి బయట తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు లేక పిల్లలను చదివించలేనీ స్థితిలో పిల్లలతో సహా రైల్ క్రింద పడి అత్మ హత్య చేసుకోవాలని అనుకున్న సమయం లో తెలిసిన వ్యక్తి ద్వారా గత మూడు ఏళ్ల క్రితం జమ్మికుంట చెందిన సామాజిక కార్యకర్త, ప్రస్తుత తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) దృష్టికి తీసుకు రాగ మానవత్వంతో వారి స్థితి గతులు తెలుసుకొని వారికి దాతల సహకారంతో నాటి నేటి వరకు పిల్లలను జమ్మికుంట లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ తో మాట్లాడి ఉచిత విద్య అందేలా చూస్తున్నారు వారికి కావలసిన స్కూలు యూనిఫామ్ నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ షూ స్ కావలసిన స్టేషనరీ దాతల సహాయంతో అందిస్తున్నారు. సందర్భంగా ప్రభు మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో నిరుపేదలైన బిడ్డలను ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. నిరుపేద బిడ్డలకు సహాయం అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా మానవత్వంతో ఆలోచిస్తూ మనసున్న మనుషులుగా సమాజంలో మనకు కనిపిస్తున్నటువంటి నిరుపేద బిడ్డలను అన్ని విధాలుగా ఆదుకొని పండగలు ఇవ్వాలని కోరారు.

# రేషన్ బియ్యం అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్




**జమ్మికుంట ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** హుజురాబాద్ డివిజన్ పరిధిలో రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేషన్ డీలర్లే పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని, వారిపై నిఘా ఉంచి అవినీతి అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని, ప్రతి రేషన్ దుకాణంలో తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రేషన్ షాప్ నిర్వాహకులే లబ్ధిదారు నుండి బియ్యం సేకరించి బడా వ్యాపారులకు, మిల్లర్లకు అమ్ముతున్నారని ఆరోపించారు. ప్రతినెల ఈ తంతు కొనసాగుతున్నప్పటికీ పౌరసరఫరాల శాఖ కల్లుండి చూడలేని పరిస్థితి తయారయ్యిందన్నారు. డీలర్లు ప్రతినెల ఇచ్చే కాసుల కక్కుర్తి పడి రేషన్ డీలర్ల అక్రమాలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి గ్రామంలో చిరు వ్యాపారులు మైకులు పెట్టి బియ్యం కొంటామని యదేచ్ఛగా తిరుగుతూ రేషన్ బియ్యం సేకరించి, బడా వ్యాపారులకు అమ్ముతున్నారని, ఈ బియ్యాన్ని బడా వ్యాపారులు రైస్ మిల్లులకు తరలిస్తూ అక్రమంగా దోసుకుంటున్నారని వీరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వం దగ్గర సేకరించిన (సీఎంఆర్) బియ్యం కింద లెక్కలు చూపిస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా మలుచుకుంటున్నారని, దీనిపైన పౌరసరపరాల శాఖ అధికారి నియంత్రణ లేకపోవడం శోచనీయం అన్నారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా ప్రారంభమైన అక్రమ రేషన్ బియ్యం దందా నేటికి ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగుతుందని, కొత్త ప్రభుత్వం వచ్చాక నైనా కఠిన చర్యలు తీసుకొని అక్రమంగా రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్న బాధ్యుల పైన పిడి ఆక్ట్ పెట్టి జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. పౌరసరఫరాల శాఖ,టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసు యంత్రాంగం, జిల్లా కలెక్టర్ గారు స్పందించి అక్రమ రేషన్ బియ్యాన్ని అరికట్టాలని అన్నారు. పలుమార్లు రేషన్ బియ్యం దందాలో పట్టుబడిన వ్యాపారులు మళ్లీ అదే వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని, వీరికి కొందరు అవినీతి అధికారులు సహకరిస్తున్నట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రేషన్ బియ్యాన్ని వ్యాపారంగా మార్చిన బడా వ్యాపారులపైన కఠిన చర్యలు తీసుకొని అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టాలని కోరారు.



## స్వామివార్లను దర్శించుకున్న భక్తులు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా దక్షిణ కాశీ ధర్మపురి పుణ్యక్షేత్రం లో శనివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి ముందుగా గోదావరి నదిలో స్నానం ఆచరించిన తదుపరి స్థానిక దైవమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని అలాగే అనుభంద దేవాలయములలో గల శ్రీ వెంకటేశ్వర యోగ లక్ష్మి నరసింహ స్వామి, రామలింగేశ్వర స్వామి వార్లను అదిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా అదిక సంఖ్యలో భక్తులు మాలాధారణ గావించినారు.





## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణాలు ప్రారంభం



**జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రం లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఇంకా 11 రోజుల్లో రానున్న హనుమాన్ జయంతిని పురస్క రించుకుని శనివారం నుండి 23 వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణము జరుగు తుంది అని భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, నిర్వాహకులు తెలిపారు. భక్తులందరికీ తీర్ధ ప్రసాదాలు, ప్రతి రోజూ ఒక్కరికీ లక్కీ డ్రా ద్వారా బహుమతి కూడా ఇస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో అద్యక్షుడు బట్టు సుధాకర్, వీర భత్తినీ శ్రీనివాసు, సామాజిక కార్య కర్త తవుటు రామచంద్రం, అనంతుల ప్రేమ్, కొత్త మోహన్, కొత్తపెల్లి శ్రీనివాసు, నాగభూషణం, ఎర్ర రంజిత్, నూనె రాధ కిషన్, రావి కంటి రాములు, వూటూరి ఉమాపతి, కెవెల్ వి క్రిష్ణ, మానుక సంతోష్, బట్టు అరుణ్, మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

# నేడే "నిరసన దీక్ష"

## 10 ఏళ్లు బిజెపి తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన దీక్ష




**కరీంనగర్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** 10 ఏళ్లు బిజెపి తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నేడు ఏప్రిల్ 14న "నిరసన దీక్ష" చేపడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న దీక్ష కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు, కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, కెకె మహేందర్ రెడ్డి, ప్రణవ్ బాబు పాల్గొననున్నారు.

## ఎంపీ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

### మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పిలుపు

**జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల పట్టణములో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు కొరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కార్యకర్తల తో అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి, శోభ రాణి, కొత్త మోహన్, బండ శంకర్, మన్సూర్ తదితరులు ఉన్నారు.

# మోసపోయి గోస పడొద్దు

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి



**రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** జీవన్ రెడ్డి, అరవింద్ ప్రజలను మోసం చేసి ప్రజలను ఓట్లు అడగడానికి వస్తున్నారు. వారి మాటలు నమ్మి మోసపోయి గొసపడద్దని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో బాజీ రెడ్డి మాట్లాడుతూ.... రాజకీయాలలో విలువలు పాటించే విధంగా గత 30 ఏండ్ల నుండి కొనసాగిన రేవంత్ రెడ్డి కమర్షియల్ రాజకీయ నాయకుడని, రేవంత్ అబద్దాల వాగ్దానాలు చెప్పి గెలిచారని.ముత్యం పెట్ షుగర్ ఫ్యాక్టరీని గతంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టారు. గతంలో షుగర్ ఫ్యాక్టరీ మెంబర్ గా జీవన్ రెడ్డి ఉన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు షుగర్ ఫ్యాక్టరీ నీ అప్పగించారు. జీవన్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తిని ఎంపి గా గెలిపించి తప్పు చేశాం.అరవింద్ కి ఓట్లు అడిగే మొకం లేదు...పసుపు బోర్డు పై గ్రామ గ్రామాన నిలదీయాలని అన్నారు. రాయికల్ మండలం అభివృద్ధి కి కృషి చేస్తా...

పోడు భూముల సమస్య తీరుస్తా. మండలంలో పలు కల్వర్టు ల నిర్మాణం చేపడతానని

ప్రజల పక్షాన కొట్లాడే శక్తి నాలో ఉంది...కేంద్రం మెడలు వంచి అయినా నిధులు తెస్తా.

తప్పుడు ఆరోపణలు చేసి కవితని జైల్లో పెట్టారు. మోడీ, రేవంత్ ఇద్దరి కుట్ర. భారీ మెజారిటీతోగెలిపించండి అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తా అన్నారు

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం రాక ముందు వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రతి ఒక్కరికీ తెలుసు. కాంగ్రెస్, బీజేపీ లకు ఒక సిద్ధాంతం అంటూ లేదు. తెలంగాణ ప్రజల పక్షాన ఉండి,ప్రజల కోసం ఢిల్లీలో కోట్లాడే పార్టీ బి అర్ ఎస్ మాత్రమే. బీజేపీ కాంగ్రెస్ ఢిల్లీ లో కొట్లాట గల్లి లో దోస్తీ కాంగ్రెస్ ఓట్ల తోనే బీజేపీ అరవింద్ గెలిచాడు. రాయికల్ గ్రామాన్ని మున్సిపల్ గా చేసి అభివృద్ధికి నిదులు మంజూరు చేశామని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో 3900 కోట్ల లోన్ ను మాఫీ చేసింది కేసిఆర్ సర్కార్. చెక్ డ్యాం, మిషన్ కాకతీయ,కాళేశ్వరం, తుమ్ ల వల్ల రాష్ట్రం లో జల కళ,భూగర్భ జలాలు పెరిగాయి. రాయికల్ లో ప్రతి తండా లో నీళ్ళ ట్యాంక్ ల నిర్మాణం..తెలంగాణ ఏర్పాటు ముందు ఇప్పుడు పంట విస్తీర్ణం లెక్కల తో సహా చెప్తాం..తొంబర్ రావు పెట్ వద్ద తుమ్ ఏర్పాటు చేస్తే నేడు బొర్న పల్లి వరకు జల కళ సంతరించుకున్నాయి. తెలంగాణ నోటిఫికేషన్, పరీక్షలు జరిపుతే కాంగ్రెస్ నియామకాలు మాత్రమే చేపట్టింది. యువతను, మహిళలను మోసం చేసే విధంగా ఆరు గ్యారంటీలతో మోసం చేసి గెలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మెన్ దావ వసంత సురేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జివి గౌడ్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, జడ్పిటిసి అశ్విని జాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, దీటి రాజిరెడ్డి, రాజ లింగం, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, కౌన్సిలర్ లు మహేందర్, లతిక అనిల్, తురగ శ్రీదర్ రెడ్డి,మహేష్ గౌడ్, మ్యాకల కాంతారావు, శ్రీరాముల సువర్ణ,అన్వారి బేగం హుస్సేన్, కో ఆప్షన్ సోహెల్, వనీత, మాజీ ఏఎంసి ఛైర్మెన్ రాజీ రెడ్డి, రాణి సాయికుమార్, ఉదయ శ్రీ లింగం గౌడ్, మండల పార్టీ మహిళా అధ్యక్షులు స్పందన, కో ఆప్షన్ సభ్యులు ముఖీద్,మండల పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎంపిటీసీ ఫోరం అధ్యక్షులు నాగరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు మోర రామ్మూర్తి, మండల ఉప అధ్యక్షులు కిషన్ రావు, మైనార్టీ సెల్ చాంద్ పాషా, కౌన్సిలర్లు, ఎంపిటీసీ లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగులమ్మ జాతర

### మొక్కులు తీర్చుకున్న భక్తులు

### అమ్మ వారిని దర్శించుకున్న నాయకులు





**కోరుట్ల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం నాగుల పేట గ్రామంలో ఉగాది తర్వాత వచ్చే పంచమి కి ప్రతి ఏడాది జరిగే నాగులమ్మ జాతర మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ క్షేత్రం స్వయంభూ గా వెలసిన నాగ క్షేత్రాలలో మరో కాళహస్తిగా పెరుగాంచింది అమ్మ వారు భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతు భక్తుల కొంగు బంగారంగా మారింది.అదే విధంగా ఈ గ్రామం లో దాదాపు గా అందరి పేర్లలో నా అనే అక్షరం ఉండటం గమనార్హం జాతరలో భాగంగా ఉదయం నుండి పుణ్యాహ వాచానం, నవగ్రహ సర్వతో భద్ర మండల రచన శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. అమ్మవారిని కాంగ్రెస్ కోరుట్ల ఇంచార్జి జువ్వాడి నర్సింగా రావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు రాజిరెడ్డి, సింగిరెడ్డి నారాయణ రెడ్డి, అధ్యక్షులు సంగ భీమ లింగం, కోశాధికారి కరిపే తిరుమల్, భాస్కర్ రెడ్డి నర్సారెడ్డి, నాగరాజు, సాగర్, లక్ష్మి నారాయణ, నారాయణ రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్ గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను ఇప్పించిన ఎస్ఐ అనిల్



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వేములకుర్తి గ్రామానికి చెందిన చొప్పరి నవీన్ తన మొబైల్ ను గత నెల రోజుల క్రితం పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, మేము సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీ ద్వారా ట్రక్ చేసి మొబైల్ పోగొట్టుకున్న బాధ్యునికి శనివారం మొబైల్ ఇవ్వడం జరిగిందని ఎస్ఐ అనిల్ తెలిపారు.

## వడ్డీ వ్యాపారస్తులపై రైడ్

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూరు, సత్తక్కపల్లి, గ్రామాలలో జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రిత్ సింగ్ ఐపీఎస్ ఆదేశానుసారం అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారస్తులపై రైడ్ చేయడం జరిగింది. గోధూర్ గ్రామానికి చెందిన బండి పురుషోత్తం దగ్గర ప్రాంసరీ నోట్స్ 17, వాటి విలువ 803000, బ్లాంక్ చెక్ 01 విలువ 30000, స్మాల్ నోట్ బుక్స్ 23, మీడియం నోట్ బుక్స్ 2, మొత్తం విలువ 8,33,000. సత్తక్కపల్లి గ్రామానికి చెందిన ఆరేళ్ల రాజా గౌడ్ వద్ద ప్రామిసరీ నోటు 18 వాటి విలువ 36,45,000, స్మాల్ నోట్ బుక్స్ 18 , మీడియం నోట్ బుక్స్ 01, లాంగ్ నోట్ బుక్ 01, నెట్ క్యాష్ 1,69,370, మొత్తం విలువ 38,14,370, సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై అనిల్ తెలిపారు.






## శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమం

### మోడీ అభివృద్ధి పథకాలు వివరించిన డా. భోగ శ్రావణి

**కొరుట్ల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ తో పాటు పలు గ్రామాల్లోల స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు పథకాల గురించి వివరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్, కిసాన్ సమ్మన్ యోజన మరియు ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ద్వారా అనేకమంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు, మరియు స్ట్రీట్ వెల్డింగ్ లోన్స్ కానీ మద్రాస్ లోన్స్, పిఎం ఈజిపి వంటి లోన్స్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. మరియు నిజామాబాద్ కి పసుపు బోర్డును తీసుకువచ్చి పసుపు రైతుల కష్టాలను తీర్చిన ఘనత మన ఎంపీ అభ్యర్థి శ్రీ ధర్మపురి అరవింద్ గారు, అదే విధంగా రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, కోరుట్ల మండల అధ్యక్షులు పంచిరి విజయకుమార్, యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారం గౌడ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, బీజేవైఎం మండల అధ్యక్షులు వెంకటరెడ్డి రాజు, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి మల్లారెడ్డి, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఏలేటి రాజు, ప్యాక్స్ డైరెక్టర్ ఏలేటి లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు భూమానందం, సుధాకర్ మరియు మహిళలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించిన కెసిఆర్

**ఫోన్ ట్యాపింగ్ చేసి..సవాళ్లు విసురుతారా**

**తప్పులను కప్పిపుచ్చుకుందామంటే కుదరదు**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక**



మహబూబ్‌నగర్,ఏప్రిల్13 (ప్రజా మంటలు): తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న వ్యవహారంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ చేస్తున్న సవాళ్లపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో భ్రష్టు రాజకీయాలను ప్రవేశ పెట్టి సవాళ్లు విసరడం ద్వారా తప్పులను కప్పిపుచ్చలేరని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం చేయరాని తప్పుడు పనులన్నీ చేసిందని మండిపడ్డారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని సీఎం రేవంత్‌రెడ్డి అనలేదని.. సిరిసిల్లాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు. లై డిటేక్టర్ టెస్ట్‌కి రేవంత్ సిద్ధమా అని కేటీఆర్ అనడం తప్పని చెప్పారు. విచిత్రమైన, నీచమైన సంస్కృతిని తెలంగాణ రాజకీయాల్లో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి మీద అవాకులు, చెవాకులు పేలడం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. కేటీఆర్ చెల్లి కవిత తీహార్ జైల్లో ఉందని.. ఇంకో వైపు ఫోన్ ట్యాపింగ్‌లు రోజుకోక మలుపు తిరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్‌కి తెల్వకుండా ఇవ్వన్నీ జరిగే అవకాశం ఉండదన్నారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడెన్ని ఉన్నాయని ప్రశ్నించారు. ఆస్తులు ఎలా సంపాదించారో దానిపై లై డిటేక్టర్ టెస్ట్‌కి కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. నిజాయతీ గల పోలీసులను రేవంత్ ప్రభుత్వం నియమించిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాల మేరకు జరిగాయో త్వరలో బయటపెడతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జిలు ఎంపీ ఎన్నికల కోసం కష్టపడాలని సూచించారు. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారంటీలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చితంగా నెరవేరుస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి.. ఈ విజయాన్ని రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇస్తామని సంపత్ కుమార్ తెలిపారు.

# కెటిఆర్ పిచ్చి పీక్ స్టేజికి వెళ్లింది

**సవాళ్లతో జనాలను బురిడీ కొట్టించలేరు - ఘాటుగా స్పందించిన ఆది శ్రీనివాస్**



హైదరాబాద్,ఏప్రిల్13 (ప్రజా మంటలు): మాజీ మంత్రి కేటీఆర్ సవాల్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. కేటీఆర్ నిజంగానే లై డిటెక్టర్ టెస్ట్‌కి సిద్ధంగా ఉంటే తాము ఏర్పాట్లు చేస్తామని సవాల్ విసిరారు. శనివారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ టైం, ప్లేస్ చెబితే టెస్ట్‌కి తాము ఏర్పాట్లు చేస్తామని అన్నారు. డ్రగ్స్ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారని.. ఆయన సవాల్‌ని రేవంత్ స్వీకరించి గన్‌పార్క్‌కి వస్తే పత్తా లేకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కి పిచ్చి ముదిరి పీక్ స్టేజ్ కెళ్లిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో నిజాలు బయటపడుతుంటే కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. భార్య భర్తలు, జడ్జీల ఫోన్లు కూడా కేటీఆర్ విన్నారన్నారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని అన్నారు. తన ఫోన్ ట్యాప్ అవుతుందని రేవంత్‌కి మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ఎనిమిది నెలల ముందే చెప్పానని గుర్తుచేశారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ చేసేంతా పరిస్థితి ఏముంది? అని ప్రశ్నించారు. రేవంత్ పోరాటయోధుడని కొనియాడారు. రేవంత్ బీజేపీలోకి వెళ్తాడని కేటీఆర్ ఇంకోసారి మాట్లాడితే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ వెంపర్లాడింది నిజం కాదా? అని ఆది శ్రీనివాస్ నిలదీశారు.

# నేను పక్కా లోక్ అన్న సునీత


**రాగిడి మాత్రమే నాన్ లోకల్ అని విమర్శలు**



రంగారెడ్డి,ఏప్రిల్13 (ప్రజా మంటలు): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జెడ్పీ చైర్ పర్సన్‌గా పని చేసిన తాను లోకల్ అని, వరంగల్‌కు చెందిన రాగిడి లక్ష్మారెడ్డి దమ్మీ క్యాడిండేట్ అని మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కీసరలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన కీసర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి, మైనంపల్లి హనుమంత్‌రావు, నక్క ప్రభాకర్ గౌడ్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా మాల్కాజ్‌గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ నేను లోకల్ కాదని చవాకులు పలుకు తున్నాడు. ఉమ్మడి రంగారెడ్డి జల్లాకు జెడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసి, మేడ్చల్ నియోజకవర్గం కోసం దాదాపు 3 వందల కోట్ల రూపాయాలు కేటాయించానని ఆమె తెలిపారు. అసలైన దమ్మీ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాగిడి లక్ష్మారెడ్డి అని, అతను వరంగల్‌కు చెందిన వారని అన్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి నాన్‌లోకల్ అని, బీజేపీ తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత ఎంపీ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ని మెజార్టీతో గెలిపించిన ఘనత మాల్కాజ్‌గిరి పారమెంటుకు చెందిన ప్రజలదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదన్నారు. అదే స్ఫూర్తితో రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వల్లే పని చేయాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సమావేశానికి ముందు ఆమె కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కీసర మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియా కూటమితో బీజేపీలో వణుకు

**నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా**



శ్రీనగర్ (ప్రజా మంటలు): 'ఇండియా' కూటమిని, కూటమి అభ్యర్థులను చూసి బీజేపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని ప్రధానమంత్రి ఇప్పుడెందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఇండియా కూటమి ఇక్కడి 6 సీట్లూ గెలుచుకుంటుంది. కుటుంబపాలన ఏముంది? మేము ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీలో వారసత్వపాలన లేదా? నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీల్లోనే ఉన్నాయా? ఒక పారిశ్రామికవేత్త తన పిల్లలను పారిశ్రామికవేత్తలను చేయాలనుకుంటాడు. వాళ్లేమైనా ఓట్లు తీసుకుంటారా? కానీ మేము ఓట్లు అడుగుతాం. ప్రజల ముందుకు వెళ్తాం. వారికోసం పని చేస్తాం. నచ్చకపోతే ప్రజలే మమ్మల్ని తిరస్కరిస్తారు' అని ఫరూక్ అబ్దుల్లా శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇండియా కూటమిని చూసి, కూటమి అభ్యర్థులను చూసి బీజేపీకి భయం పట్టుకుందని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. వాళ్లకు ఏమి చేయాలో తెలియదు. తెలిసిందల్లా తప్పుడు ప్రచారం చేయడమే. ప్రధానమంత్రి ఇప్పుడెందుకు జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్రి కల్పించలేదు? దేనికోసం వేచిచూస్తున్నారు? ఉదంపూర్ వచ్చారు. అప్పుడు ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఇటీవల ఉదంపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఎంతో దూరంలో లేవని, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందని అన్నారు. ప్రజలు తమ కలలను ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చన్నారు. దశాబ్దాల తర్వాత ఉగ్రవాద భయాలు, సరిహద్దు కాల్పులకు తావులేని వాతావరణంలో త్వరలో ఎన్నికలు జరుగుతాయని భరోసా ఇచ్చారు.

## రామ్, జాన్వీలతో జగదేకవీరుడికి సీక్వెల్

**నేను చేయలేని పాత్రను తేజ చేశాడు:చిరంజీవి మనోగతం**



సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి హాజరయ్యారు. ఈ ఈవెంట్లో రాజీవ్ మసంద్ అడిగిన పలు ప్రశ్నలకు చిరు సమాధానం కూడా చెప్పాడు. ఈ నేపథ్యంలోనే 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ గురించి మాట్లాడుతూ చిరు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రామ్ చరణ్ ఈ మధ్య ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన తో ఒక మూవీ ప్రారంభించాడు. ఈ మూవీలో హీరోయిన్‌గా శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తుంది. అయితే మూవీ లాంచ్ ఈవెంట్‌లో జాన్వీతో మాట్లాడుతున్నప్పుడు కొంచె భావోద్వేగంగా అనిపించింది. అమెని చూస్తున్నప్పుడు శ్రీదేవి గుర్తుకువచ్చింది. ఇండస్ట్రీ మంచి నటిని కోల్పోయింది. రామ్‌చరణ్, జాన్వీ కపూర్ 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ తీస్తే చూడాలని ఉంది.' అంటూ చిరు వెల్లడించాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అలాగే హనుమాన్ ఫేమ్ తేజ సజ్జానిని ప్రశంసించాడు. తేజాను చూపిస్తూ 25 ఏళ్ల క్రితమే బాలనటుడి సినిమాలోకి రంగ ప్రవేశం చేశాడని, ఇంద్ర చిత్రంలో నటించాడని, ఇప్పుడు హనుమాన్ సినిమాలో నటించి అందరి ప్రేమలను పొందాడని కొనియాడారు. అతడికి టాలీవుడ్ లో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేదని, తనని అభిమానిస్తూ, తన చిత్రాల్ని స్ఫూర్తిగా తీసుకొని హీరో అయ్యాడని, హనుమాన్ తో తనని తాను నిరూపించుకున్నాడని పేర్కొన్నారు. 'నేను కూడా హనుమాన్ పై ఎప్పటి నుంచో సినిమా చేయాలని కున్నానని, కాను కుదరలేదని', తన ప్రయాత్నానికి ముందే తేజా చేసి చూపించాడని చిరు మెచ్చుకున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. చిరు ప్రస్తుతం విశ్వంభర సినిమాలో నటిస్తున్నాడు. బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో త్రిష కథనాయికగా నటిస్తుంది.

## 'భజే వాయు వేగం' మోషన్ పోస్టర్ విడుదల




గతేడాది 'బెదురులంక' సినిమాతో ప్రేక్షకులను అలరించాడు టాలీవుడ్ నటుడు కార్తికేయ. ఈ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం కార్తికేయ యూవీ క్రియేషన్స్‌లో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'భజే వాయు వేగం' అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్.స్పీడుగా దూసుకుపోయే కారు, డిక్కీలో డబ్బుల మూటలతో ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా సాగింది. ఇక ఈ సినిమాలో కార్తికేయ సరసన ఐశ్వర్య మీనన్ కథానాయికగా నటిస్తోంది. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్ కూడా పూర్తయ్యింది. త్వరలోనే విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

## అపజయాల గురించి ఆలోచించను: రష్మిక



వరుస విజయాలు అందుకుంటూ జోష్ మీద ఉన్నారు రష్మిక ఇటీవల 'యానిమల్'లో తన నటనతో మెప్పించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను విజయాలను పెద్దగా పట్టించుకోనన్నారు. దానికి గల కారణాన్ని వివరించారు. నాకంటే అందమైన, తెలివైన అమ్మాయిలు చాలామంది ఉన్నారు. వాళ్లు నటనలోనూ ప్రతిభావంతులే. మనల్ని మనం నిరూపించుకునే అవకాశం కొద్దిమందికే వస్తుంది. నాకు అలాంటి అవకాశాలు వచ్చాయి కాబట్టే ఈ స్థానంలో ఉన్నాను. నన్ను గుర్తించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు చెప్పాలి. కెరీర్‌లో సాధించిన జయాపజయాలను పట్టించుకోకూడదు. ఏ రంగంలోనైనా అవి సాధారణం. ఇటీవలే ఈవిషయాన్ని తెలుసుకున్నాను. మనం చేసే ప్రతీ పనిని ప్రేక్షకులు గమనిస్తారు. ప్రశంసలు, విమర్శలు ఎదురవుతాయి. వాటి గురించి ఆలోచిస్తే మానసికంగా కుంగిపోతాం. జీవితంలో ముందుకుసాగలేం. అందుకే వాటిని పట్టించుకోను అని చెప్పారు. ప్రస్తుతం రష్మిక తెలుగు, హిందీల్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న 'పుష్ప2'లో నటిస్తున్నారు. అందులో శ్రీవల్లిగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'పుష్ప' బాక్సాఫీసు వద్ద అత్యధిక వసూళ్లు రాబట్టడం, అందులోని నటనకుగాను అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు రావడం, దేవిశ్రీ ప్రసాద్‌కు ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఈ సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన రష్మిక లుక్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది.

## మనోజ్ దంపతులకు పాప



టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్‌అభిమానులకు శుభవార్త. మంచు మనోజ్ దంపతులు తల్లిదండ్రులయ్యారు. శనివారం ఉదయం మంచు మౌనిక పండంటి పాపకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని మంచు లక్ష్మి సోషల్ మీడియాలో రాసుకోస్తూ.. మా ఇంట్లోకి చిన్న దేవత వచ్చింది. మనోజ్ -మౌనిక దంపతులు పాపకి జన్మనిచ్చారు. అన్నగా ధైరవ్ సంతోషంగా ఉన్నాడు. అప్పుడే తనకి ఎంఎం పులి అనే నిక్ నేమ్ కూడా పెట్టాము. శివుడి ఆశీస్సులు ఈ ఫ్యామిలీపై ఉండాలని కోరుకుంటున్నాను అని మంచు లక్ష్మి రాసుకోచ్చింది.

## సత్యం రాజేశ్..టెనెంట్ ఫ్యామిలీ



సత్యం సినిమాతో అద్భుతమైన కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ నటుడు సత్యం రాజేశ్ ఆ తర్వాత కామెడియన్‌గా తనకంటూ సెపరేట్ ఇమేజ్ సంపాదించుకున్నాడు. ఇక ఈ కామెడియన్ హీరోగా మారిన విషయం తెలిసిందే. గతేడాది 'మా ఊరి పొలిమేర' 2 అంటూ వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు. 'మా ఊరి పొలిమేర'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం బ్లాక్ మేజిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం సత్యం రాజేష్ వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. తాజాగా రాజేష్ నటిస్తున్న తాజా చిత్రం టెనంట్ ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రానికి వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి మేకర్స్ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలియజేసేలా ఈ ట్రైలర్ సాగింది. ఇక ఈ సినిమాను శ్రీరామనవమి కానుకగా ఏప్రిల్ 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహ నిర్మాత. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు.



## ధర్మవరపు మేనల్లుడితో మ్యాకప్ మ్యాన్

అభిరామ్ మూవీస్ బ్యానర్ పై సీనియర్ మేకప్ మ్యాన్ కుమార్ మెట్టుపల్లి నిర్మాతగా, దివాకర్ యడ్ల దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం మ్యాకప్ మ్యాన్. దివంగత ప్రముఖ నటుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం గారి మేనల్లుడు శ్రీకాంత్ అవుటూరి ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. పోలూరు ఘటిక చలం డైలాగ్స్, ఎం ఎం శ్రీలేఖ సంగీతం అందిస్తున్నారు. శనివారం ఈ చిత్ర ప్రారంభోత్సవం హైదరాబాద్ లోని ఫిల్మ్ ఛాంబర్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు రవి కుమార్ చౌదరి, నిర్మాతలు లయన్ సాయి వెంకట్, భరత్ పారేపల్లి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దర్శకుడు రవి కుమార్ చౌదరి క్లాప్ కొట్టారు. లయన్ సాయి వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, భరత్ పారేపల్లి తొలి షాట్ కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో... అతిథిగా హాజరైన ప్రముఖ దర్శకులు రవి కుమార్ చౌదరి మాట్లాడుతూ..'నేను దర్శకుడిగా పరిచయం అయినప్పుడు మా గురువు సాగర్ గారు ఎంత హ్యాపీగా ఫీల్ అయ్యారో, ఇప్పుడు కూడా నేను అంతే ఆనందం గా ఉన్నాను. నా దగ్గర అసిస్టెంట్ గా వర్క్ చేసిన దివాకర్ మంచి స్టోరీ టెల్లర్. చాలా ప్యాషన్ తో పని చేస్తాడు. ఈ కథను చాలా అద్భుతంగా రాశాడు. తనతో పాటు చిత్ర యూనిట్ అందరికీ ఈ చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ..'ప్రతి చిత్రానికి మేకప్ మ్యాన్ పాత్ర చాలా కీలకం గా ఉంటుంది. అలాంటి మేకప్ మ్యాన్ ప్రాముఖ్యతను ఈ చిత్రంలో చూపించడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా' అని అన్నారు. భరత్ పారేపల్లి మాట్లాడుతూ..'దర్శకుడు దివాకర్ మంచి కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మంచి విజయం సాధించి దర్శకుడుగా మరిన్ని చిత్రాలు తెరకెక్కించాలని కోరుతున్నా' అని అన్నారు.

చిత్ర హీరో శ్రీకాంత్ కవుటూరి మాట్లాడుతూ.. 'నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. చిన్నప్పట్నుంచీ మామయ్యను చూసి పెరగడం తో సినిమాలపై ఆసక్తి కలిగింది. ఇలాంటి మంచి కాన్సెప్ట్ తో హీరోగా పరిచయం అవడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు. చిత్ర దర్శకుడు దివాకర్ యడ్ల మాట్లాడుతూ..'చిత్ర పరిశ్రమలో మేకప్ మ్యాన్ ప్రాముఖ్యత చాలా కీలకంగా ఉంటుంది. అలాంటి మేకప్ మ్యాన్ ల జీవితాలను ఇందులో చూపిస్తాము. వాళ్ళ లైఫ్ స్టైల్, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను ఇందులో చూపించబోతున్నాం. త్వరలో షూటింగ్ మొదలు పెడుతున్నాం' అని చెప్పారు.

చిత్ర నిర్మాత కుమార్ మెట్టుపల్లి మాట్లాడుతూ..

'సినిమా నిర్మించాలని ఎప్పటినుంచో ప్లాన్ చేస్తున్నా. ఇన్నాళ్లకు మంచి కథతో ప్రొడక్షన్ స్టార్ట్ చేయడం హ్యాపీ గా ఉంది' అని చెప్పారు. సీనియర్ రచయిత ఘటిక చలం, నటులు కట్టా రంజిత్ ఆనంద్ భారతి చిట్టిబాబు, రచయిత నాగరాజు చిత్ర యూనిట్ కు తమ అభినందనలు తెలియజేశారు.

## టీ20 ప్రపంచకప్ వికెట్ కీపర్ రేసులో

# పంత్, శాంసన్, రాహుల్, ఇషాన్





ఐపీఎల్ ముగిసిన వారం రోజులకే ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. కాబట్టి పొట్టి ప్రపంచకప్ లో సత్తా చాటేందుకు ఐపీఎల్ ఒక చక్కటి వేదిక. పైగా ఇక్కడ ఎంత మెరుగ్గా రాణిస్తే ప్రపంచకప్‌కు ఎంపికయ్యే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో దినేష్ కార్తీక్‌ను ఆటపట్టించడం ద్వారా రోహిత్ శర్మ కూడా ఈ విషయాన్ని సూచించాడు. అప్పటి నుంచి వికెట్‌కీపర్‌ల విషయంలో చర్చలు మొదలయ్యాయి. టీమిండియా తరఫున ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, జితేష్ శర్మలు వికెట్ కీపర్ ఎంపికలుగా అందుబాటులో ఉన్నారు. ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్ బ్యాటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్, ఐపిఎల్‌ను విశ్లేషిస్తూ, ప్రస్తుతం ప్రపంచ కప్ రేసులో ఏ వికెట్ కీపర్ ముందంజలో ఉన్నాడో చెప్పాడు. కాగా క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, జట్టులో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ స్థానం దాదాపు ఖాయమైంది. రాబోయే ఐపీఎల్‌లో మ్యాఉల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే పంత్ టీ20 ప్రపంచకప్ ఆడడం ఖాయం. ఇప్పుడు ఇదే విషయంపై ఆడమ్ గిల్‌క్రిస్ట్ మాట్లాడుతూ.. పంత్‌ను ప్రపంచకప్ జట్టులో చూడాలని కోరుకుంటున్నానన్నాడు. పంత్‌తో పాటు సంజూ శాంసన్‌ను జట్టులో కొనసాగించడంపై కూడా మాట్లాడాడు గిల్ క్రిస్ట్.రిషబ్ పంత్ ఇప్పటివరకు 5 మ్యాచ్‌లలో 153 పరుగులు చేసాడు. ఇందులో 2 అర్ధసెంచరీలు కూడా ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ (154) కూడా అద్భుతంగా ఉంది. ఘోరమైన ప్రమాదం నుండి తిరిగి వచ్చిన తర్వాత అతను చేసిన బ్యాటింగ్ మరియు కీపింగ్ కారణంగా పంత్‌కు చాలా మద్దతు లభిస్తోంది. ఇది కాకుండా, గాయానికి ముందు పంత్ ఆడిన కొన్ని మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ప్రపంచకప్ రేసులో అతనిని ముందు వరుసలో నిలబెట్టాయి. పంత్ తర్వాతి ప్లేసులో సంజూ శాంసన్ ఉన్నాడు. అతను 5 %ఖూూ% మ్యాచ్‌లలో 82 సగటు, 157 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు చేశాడు. క్రమశిక్షణ విషయంతో వివాదాల్లోకి వచ్చిన ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. అయితే ఇప్పటివరకు అతను 5 మ్యాచ్‌లలో 32 సగటుతో 161 పరుగులు చేశాడు. అయితే ఇషాన్ 183 స్ట్రైక్ రేట్‌తో ఆడుతుండడం ప్లస్ పాయింట్. ఇటీవల అతడిని ప్రపంచకప్ జట్టు ఎంపిక గురించి అడిగారు. ప్రస్తుతం ఎంపిక గురించి ఆలోచించడం లేదని కిషన్ చెప్పాడు. నా ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పుకొచ్చాడు. ప్రదర్శన పరంగా కేఎల్ రాహుల్ చివరి స్థానంలో నిలిచాడు. లక్నో సూపర్ జెయింట్‌కు కెప్టెన్‌గా ఉన్న సమయంలో రాహుల్ 4 మ్యాచ్‌ల్లో 126 పరుగులు చేశాడు. సగటు 31.50 స్ట్రైక్ రేట్ 128. ప్రదర్శన పరంగా రాహుల్ చాలా వెనుకబడి ఉన్నాడు. కానీ అతనికి ప్రపంచకప్ వంటి పెద్ద ఈవెంట్లలో ఆడిన అనుభవం ఉంది. అది అతనికి ప్రయోజనం చేకూరుస్తుంది. రాహుల్‌తో పాటు జితేష్ శర్మ కూడా వికెట్ కీపర్ రేసులో ఉన్నాడు. కానీ ఐపీఎల్ లో తనదైన ముద్ర వేయలేకపోతున్నాడు.

## 9 బంతుల్లోనే మ్యాచ్ మలుపు తిప్పేశాడు




గాయం నుంచి కోలుకుని తిరిగి బరిలోకి దిగడం, అద్భుత ప్రదర్శన కనబరచడం.. ఏ ప్లేయర్‌కు అంత ఈజీ కాదు. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ కుల్దీప్ యాదవ్ చాలా సింపుల్‌గా తన రీ-ఎంట్రీను గ్రాండ్ స్టైల్‌లో చూపించాడు. గాయంతో రెండు మ్యాచ్‌లకు దూరమైన కుల్దీప్.. శుక్రవారం లక్నోతో మ్యాచ్ అదిరిపోయే రీ-ఎంట్రీ ఇచ్చాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ ఒంటిచేత్తో తన జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్ మాయాజాలంతో తొలి ఓవర్‌లోనే లక్నో జట్టులోని కీలకమైన ఇద్దరు బ్యాటర్లను పెవిలియన్‌కు పంపాడు. వరుస బంతుల్లో ఆ జట్టు బ్యాటర్లు మార్కస్ స్టోయినిస్, నికోలస్ పూరన్‌ను అవుట్ చేశాడు. 8వ ఓవర్‌లో కుల్దీప్ యాదవ్ ధాటికి లక్నో జట్టు విలవిలలాడిపోయింది. ఈ ఓవర్ మూడో బంతికి మార్కస్ స్టోయినిస్‌ను ట్రాప్ చేసిన కుల్దీప్.. ఆ వెంటనే నికోలస్ పూరన్‌ను ఫస్ట్ బంతికే బౌల్డ్ చేశాడు. పూరన్‌ను గోల్డ్ డకౌట్ చేసిన గూగ్లీకి క్రికెట్ ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. పూరన్, స్టోయినిస్‌లతోనే కుల్దీప్ ఆగలేదు.. ఆ తర్వాతి ఓవర్‌లో లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ వికెట్ కూడా పడగొట్టాడు. కుల్దీప్ వేసిన వేగవంతమైన బంతిని కట్ చేసేందుకు రాహుల్ ప్రయత్నించగా, బంతి బ్యాట్ ఎడ్జ్‌కు తగిలి కీపర్ పంత్ చేతికి క్యాచ్ అవుట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలోనే కుల్దీప్ కేవలం 9 బంతుల్లో 3 వికెట్లు తీసి మ్యాచ్ మలుపు తిప్పాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌కు ఢిల్లీ.. టోర్నమెంట్‌లో తన రెండో విజయం అందుకుంది.



## ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన ఢిల్లీ కెప్టెన్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 26వ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్ 167 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్ మరోసారి చెలరేగి ఆడాడు. కేవలం 24 బంతుల్లో 2 సిక్సర్లు, 4 ఫోర్లతో 41 పరుగులు చేసి ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు రిషభ్ పంత్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన భారతీయ బ్యాటర్‌గా రిషభ్ పంత్ రికార్డు నెలకొల్పాడు. లక్నోపై 41 పరుగులతో రిషబ్ పంత్ ఐపీఎల్‌లో 3 వేల పరుగులు పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్‌లో అతి తక్కువ బంతులు ఎదుర్కొని 3000 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా పంత్ నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు యూసఫ్ పఠాన్ పేరిట ఉండేది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన పఠాన్ కేవలం 2082 బంతుల్లోనే 3000 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ రికార్డును రిషబ్ పంత్ చెరిపేశాడు. 2016 నుంచి ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్న పంత్ 2028 బంతులు ఎదుర్కొని 3000 పరుగులు పూర్తి చేశాడు. ఐపీఎల్ చరిత్రలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 3000 పరుగులు చేసిన తొలి బ్యాటర్ గా కూడా రిషబ్ పంత్ నిలిచాడు.



## సరికొత్త రికార్డు సృష్టించబోతున్న చాహల్

యజువేంద్ర చాహల్ సరికొత్త రికార్డును సృష్టించబోతున్నాడు. పంజాబ్ తో జరిగే మ్యాచ్?లో చాహల్ 3 వికెట్లు పడగొడితే ఐపీఎల్ చరిత్రలోనే 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డు నెలకొల్పనున్నాడు. ఐపీఎల్?లో చాహల్ ఇప్పటి వరకు 157 మ్యాచ్‌లు ఆడాడు. అందులో మొత్తం 197 వికెట్లు తీశాడు. అతను 2011లో ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్‌తో తరుపున అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత.. 2014 నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు చాలా సీజన్లు ఆడాడు. 2022 మెగా వేలానికి ముందు ఆర్సీబీ.. చాహల్ వదిలేసింది. ఈ క్రమంలో వేలంలో రాజస్థాన్ రాయల్స్ అతన్ని సొంతం చేసుకుంది. ఈ సీజన్?లో ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడి 10 వికెట్లు తీశాడు. మరోవైపు.. చాహల్?కు పంజాబ్ కింగ్స్?పై మంచి రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఆ టీమ్ తో 19 మ్యాచ్‌లు ఆడిన చహల్ 29 వికెట్లు పడగొట్టాడు. ఇదిలా ఉంటే.. ఈ ఐపీఎల్ లో తానేంటో నిరూపించుకుని.. టీ20 ప్రపంచకప్-2024 ఆడే టీమిండియాలో చోటు దక్కించుకోవాలని చహల్ పట్టుదలగా ఉన్నాడు. ఇకపోతే.. ఈ సీజన్ లో తొలి ఓటమిపాలైన రాజస్థాన్.. పంజాబ్ తో జరిగే మ్యాచ్ లో ఎలాగైనా తిరిగి విజయాన్ని పొందాలని కసితో ఉంది. అటు.. వరుస ఓటములతో మూలుగుతున్న పంజాబ్.. హోంగ్రౌండ్ లో గెలవాలని ఉవ్విళూర్లుతోంది.

## లక్నో సూపర్ జెయింట్స్ కొత్త జెర్సీ రివీల్

లక్నో సూపర్ జెయింట్స్ కొత్త జెర్సీని రివీల్ చేసింది. నేడు కోల్?కతా నైట్ రైడర్స్?తో జరగనున్న మ్యాచ్ లో ఆ జట్టు ఆటగాళ్లు ఈ మెరూన్ రంగు జెర్సీలో కనిపించనున్నారు. కోల్ కతాలోని ప్రముఖ ఫుట్ బాల్ క్లబ్ మోహన్ బగాన్?కు గౌరవార్థంగా లక్నో ఆటగాళ్లు ఈ స్పెషల్ జెర్సీ వేసుకోనున్నారు. మోహన్ బగాన్ క్లబ్ యజమాని సంజీవ్ గోయెంకా.. ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నోకు యజమానిగా ఉన్నారు. కేకేఆర్‌ను ఎదుర్కొనేందుకు ఫ్రాంచైజీ మరోసారి మెరూన్ మరియు గ్రీన్ జెర్సీలో రంగంలోకి దిగేందుకు సిద్ధమైంది. ఇంతకు ముందు.. గత సీజన్ లో కోల్?కతాతో లక్నో తలపడినప్పుడు కూడా జెర్సీని మార్చారు. ఇక ఈ ప్రత్యేక జెర్సీ పాన్ పసంద్ చాక్లెట్?లా ఉందంటూ క్రికెట్ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.





## రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఓపెనింగ్ బాగుంటుంది

టీ20 వరల్డ్ కప్ కోసం టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ టీమ్?ను ఎంపిక చేశారు. వాస్తవానికి.. ఐపీఎల్ ముగియగానే, వెస్టిండీస్-అమెరికాలో టీ20 ప్రపంచకప్ ఉండనుంది. అందుకోసం ఏప్రిల్ నెలాఖరులోగా టీమిండియాను ఎంపిక చేయనున్నారు. 2013 తర్వాత టీమిండియా.. ఐసీసీ ట్రోఫీ ఒక్కటి కూడా అందుకోలేదు. ఈ క్రమంలో.. ఈ ట్రోఫీని సొంతం చేసుకోవడానికి టీమిండియా ఉవ్విళ్లూరుతుంది. అందుకోసం.. టీమిండియా ఆటగాళ్లు ఐపీఎల్‌లో అత్యుత్తమ ప్రదర్శన చూపించి.. టీ20 వరల్డ్ కప్ జట్టులో స్థానం దక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ క్రమంలో.. టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఎంపికపై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ భారీ జోస్యం చెప్పారు. అతను టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల భారత జట్టును ఎంపిక చేశారు. కాగా.. భారత జట్టులో కనీసం 10 నుంచి 12 మంది ఆటగాళ్లకు చోటు ఖాయమైంది. అయితే.. మహమ్మద్ కైఫ్ తన జట్టును స్టార్ స్పోర్ట్స్ షో 'ఫాలో ది బ్లూస్'లో టీ20 ప్రపంచ కప్ కోసం 15 మంది ఆటగాళ్ల గురించి చెప్పారు. వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్‌కు మాత్రమే చోటు కల్పించాడు. సంజూ శాంసన్, ఇషాన్ కిషన్‌లకు చోటు ఇవ్వలేదు. నాలుగో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కు అవకాశం ఇచ్చాడు. మరోవైపు.. రింకూ సింగ్ స్థానంలో ఫినిషర్ పాత్రలో రియాన్ పరాగ్‌ని ఎంచుకున్నారు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కైఫ్ మాట్లాడుతూ.. "రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఓపెనింగ్ చేస్తాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ 3వ స్థానంలో, సూర్యకుమార్ యాదవ్ 4వ స్థానంలో, హార్దిక్ పాండ్యా 5వ స్థానంలో, రిషబ్ పంత్ 6వ స్థానంలో ఉంటారు. బ్యాటింగ్‌లో డెప్త్ అవసరం కాబట్టి తాను చాలా మంది ఆల్‌రౌండర్లను ఉంచుతానని తెలిపారు. కాబట్టి అక్షర్ పటేల్ 7వ స్థానంలో, రవీంద్ర జడేజా 8వ స్థానంలో ఉంటారని చెప్పారు. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ 9వ స్థానంలో ఉంటాడు. ఆ తర్వాత ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ ఉంటారని" కైఫ్ తెలిపారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com